# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 12, మే 2023 | 16 పేజీలు




మార్కెటింగ్ అధికారులు.. ఖరీదుదారులు మిలాకత్

50కోట్ల రూపాయలు నష్టపోయిన రైతాంగం..

పట్టించుకోని ప్రభుత్వం

2 లో..

# పాపం పత్తి రైతులు

జమ్మికుంట, ప్రభాతవార్త:


దేశానికి రైతన్నలే వెన్నముక అని చెప్పే పాలకులు అన్నదాతను నిట్టనిలువున దళారులు దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోదు. అధికార యంత్రాంగం మాముళ్ల మత్తులో ఉంది.

## పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో
# 9వ స్థానంలో నిలిచిన పెద్దపల్లి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



16లో...




2లో...





## భట్టుపల్లిలో
# దారుణం

కన్న కూతురును గొడ్డలితో నరికి చంపిన కసాయి తండ్రి

నిందితుడిని అప్పగించాలని పోలీసులపై దాడి

ధ్వంసమైన పోలీసు వాహనం

నాలుగు గంటల పాటు గ్రామంలో హైడ్రామా

మంథని రూరల్ - ప్రభాతవార్త: కంటికి రెప్పలాగా కాపాడాల్సిన కన్నతండ్రి కసాయిగా మారిన అభం శుభం తెలియని 10సంవత్సరాల కూతురును అతి దారుణంగా గొడ్డలితో నరికి చంపిన సైకో సంఘటన గురువారం మంథని మండలం భట్టుపల్లి గ్రామంలో జరిగింది. వివరాలు ఈవిధంగా ఉన్నాయి మండలంలోని భట్టుపల్లి గ్రామానికి చెందిన గుండ్ల సదయ్య తాగుడుకు బానిసగా మారి గతకొన్ని రోజులుగా సైకోగా వ్యవహరిస్తూ గ్రామంలో కనిపించిన వారిని బెదిరిస్తూ డబ్బులు వసూలు చేసుకుంటూ జీవిస్తున్నాడు.

16లో...

## నకిలీ ఏజెంట్లలను ఆశ్రయించి మోసపోవద్దు

విదేశాలకు వెళ్లే వారికి నకిలీ వీసాల ఇచ్చి మోసం చేస్తే పిడియాక్ట్ నమోదు చేస్తాం

జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్









# పాపం పత్తి రైతులు

మొదటి పేజీ తరువాయి..

దక్షిణ భారతదేశంలో రెండోవ కాటన్ మోడల్ మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అలాంటిది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతన్నలకు ఎన్ని విధాల కనీస మద్దతుధరలు ప్రకటిస్తున్నప్పటికి అధికారులు.. దళారుల సిండికేట్‌తో రైతన్నలకు నేటి వరకు ఒరిగింది ఏమిలేదు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో సంవత్సర కాలంగా దోచుకున్న దళారులకు దోచుకున్నంత పత్తి రైతులను పీల్చి పిండిచేసారు. తెల్ల బంగారానికి గత సంవత్సరం 12వేల రూపాయలకు క్వింటాల్ ధర పలకడంతో పత్తి రైతులు ఆశపడి అధిక విస్తీర్ణంలో పత్తి పంటను సాగుచేసారు. అతివృష్టి వర్షాల వల్ల కొంత మేర నష్టపోయారు. ఉన్న పంటను రక్షించుకుని గడిచిన ఆక్టోబర్ మాసంలో పత్తి చేతికి అందిరావడంతో మొదట అడ్తిదారులు, ఖరీదుదారులు మార్కెటింగ్ శాఖ అధికారులు ఒక సిండికేట్‌గా మారి రైతులకు ఆరోజు క్వింటాకు 9600 రూపాయలకు కొనుగోళ్లు ప్రారంభించారు. డిసెంబర్, జనవరి మాసానికి వచ్చేకల్ల వ్యాపార వర్గాలు, మధ్య దళారులు అంతర్జాతీయ మార్కెట్‌లో పత్తి బేళ్లకు, కండికి, గింజలకు ధర లేదంటూ రోజురోజుకు పత్తి ధరలు తగ్గిస్తూ ఈ మే మాసం 10వ తేది నాటికి క్వింటాకు 7350 రూపాయలు ధరలకు పత్తి ధరలు పతనమైపోవడంతో ఆనాడు బహుబతికిన రైతులు నేడు దివాలా తీసారు. దళారులు మాత్రం కోటీశ్వర్లుగా మారారు. రైతులకు నిత్యం జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంతపెద్ద మార్కెటింగ్ ధరలు వాటి సూచికలు రైతంగానికి తెలియవు. వారికి తెల్సిందల్ల శ్రమ, పెట్టుబడికి అప్పులు చేయడం, వాతవారణాన్ని నమ్ముకోవడం, ఆరుగాలం కష్టించి వ్యాపారుల నీడను చేరడం, నమ్మిన పాపానికి రైతులు నిలువున మోసపోవడమే పత్తి రైతుల వంతు అవుతుంది ఇక్కడ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రైతుల పక్షాన ఎవరైన రాజకీయ పార్టీల నాయకులు ప్రశ్నిస్తే మద్దతు ధరలు క్వింటాలుకు 6380చెల్లిస్తున్నామంటూ మార్కెటింగ్ వర్గాలు తెలుపుతున్నాయి. కానీ ఇక్కడ జరుగుతున్న బహిరంగ మోసం రైతులు తెచ్చిన పత్తిలో తేమ శాతం అధికంగా ఉందని, పత్తి రంగు మారిందని, గ్రేడ్ 2వ రకమని, గుడ్డి పత్తి అని, అనేక కారణాలు ఎత్తిచూపి రైతు నుండి క్వింటకు 2000 మొదలుకుని 1500 రూపాయలు తక్కువ ధరలకు వ్యాపారులు కొనుగోలు చేసి జమ్మికుంట మార్కెట్ లో 7మాసాల కాలంలో 2లక్షల, 91వేల, 669కిలోల పత్తిని మార్కెట్ చెస్ బిల్లుకు లోబడి వ్యాపారులు రైతుల నుండి కొనుగోలు చేసారు. ఇది ఇలా ఉండగా జమ్మికుంట పట్టణంలోని పత్తి మిల్లుల్లో అనాధికారికంగా గ్రామాలలో దళారులు, బ్రోకర్లు, కమీషన్ ఏజెంట్లు అనేక అవసరాలు ఎత్తి, రైతులకు ఆశలు కల్పించి నేరుగా కాటన్ మిల్లుల్లో నగదు క్యాష్ ఇప్పిస్తామంటూ జీరో దందలో సమారు 2లక్షల క్వింటిళ్ల పత్తి కొనుగోలు చేయగా, మరికొందరు క్యాన్ వాసింగ్ బ్రోకర్లు జమ్మికుంట ప్రాంతం నుండి వరంగల్, గుంటూరు, మార్కెట్ లకు సుమారు 25వేల క్వింటాల్ పత్తి జిల్లాల బయటికి తరలించారు. ఎన్ని విధాల అవకాశాలు ఉంటే అన్ని విధాల జమ్మికుంటలో పత్తి రైతులను ఈ ఏడాది నిలువున దోచుకున్నారు.

**రైతుల ఇండ్లలో మరో 30శాతం పత్తి నిల్వలు పెట్టుబడుల కోసం దాచి ఉంచారు:** ఆరుగాలం కష్టించి పడించిన మేలు రకమైన పత్తికి మార్కెట్ లో మంచి ధరలు రాకపోవడంతో రేపు రానున్న ఖరీఫ్ సీజన్ లో పంటలు పెట్టుబడుల కోసం మరింత ధరలు పెరుగుతాయన్న ఆశతో రైతుల ఇండ్లలో ఇంకా 30శాతం మేర మేలు రకం పత్తిని దాచి ఉంచారు. జూన్ మాసంలో చినుకు పడగానే పెట్టుబడుల కోసం ఈ పత్తిని అమ్ముకుని మళ్లి వ్యవసాయ కొనసాగించడానికి ఎదురుచూపులు చూస్తున్నారు.



**పత్తి రైతుల ఆవేదన**

ఓదెల మండలంకు చెందిన పత్తి రైతు రాజయ్య అమ్ముకోవడానికి అర్ధరాత్రి లేసి ట్రాలీ కిరాయికి తీసుకుని గింతదూరం అత్తే పత్తి వ్యాపారులు ఊరించి, ఉడికించి ఎర్రటి ఎండల పడిగాపులు కాసక వాళ్ల వేలం పాటలో మేలు రకమైన పత్తికి 7400 రూపాయలు చెల్లించి ధరలు ఉసూరు మనిపించారని, పెట్టుబడులకు కూడా వచ్చిన పైసలు సరిపోవని రైతు ఆవేదన వ్యక్తం చేసారు.



**వీణవంక మండలానికి చెందిన పత్తి రైతు రాదమ్మ** మాట్లాడుతూ ధరలు వ్యాపారులు ఇష్టరాజ్యంగా వేలం పాటలు పాడుకుని వారిలో పోటీలేకుండా గా 10బండ్లు నియ్యి.. గీ 10 బండ్లు నేను తీసుకుంటా.. అని వాళ్ళు వాళ్లు కూడ బలుకుకుని ఆగ్గువ, సగ్గువ దోసుకుంటుల్లాని ఆ మహిళ రైతు వాపోయింది.



**మార్కెట్‌కు పాలకవర్గం లేకపోవడం... ప్రధాన కారణం:** తెలంగాణ ప్రాంతంలో అత్యంత పేరు ప్రతిష్టలున్న జమ్మికుంట పత్తి మార్కెట్‌కు కనీసం మార్కెట్ పాలకవర్గం లేకపోవడం 75సంవత్సరాల కాలంలో ఎందరో అతిరథ మహరదులు, మార్కెట్ కమిటీ చైర్మన్లుగా కొనసాగారు. అంబేడ్కర్ మహనీయుని పుణ్యమా అని సంవత్సరం క్రితం రిజర్వేషన్ లలో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎస్సి మహిళ అభ్యర్థికి అధ్యక్ష పదవి కేటాయించింది. ఈ జిల్లా రాజకీయ నేతల పట్టించుకోలేని తనమో.. ఇక్కడ ఉన్న అధికార పార్టీ నేతల అలసత్వమేమో కానీ, ఎస్సి మహిళను మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమాకం చేయడానికి సంవత్సర కాలంగా తత్సారం చేస్తున్నారు. ఎస్సి వర్గాలకు చెందిన వందలాది మంది ద్వితీయ శ్రేణి రాజకీయ నేతలు, అధికార బిఆర్ఎస్ పార్టీలు మొదటి వరుసలో కొనసాగుతున్నారు. మరి ఎందుకు ఎస్సి మహిళను నియమాకం చేయడం లేదో... పుణ్యకాలం గడిచిపోయింది. మార్కెట్‌కు పాలకవర్గం లేకపోవడం అధికార మార్కెటింగ్ యంత్రాగానికి...వ్యాపార వర్గాలకు రైతులను దోచుకోవడంలో కలిసి వచ్చింది. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ పాలకవర్గానికి నియమాకం చేసి ఈ ప్రాంత రైతాంగానికి అన్ని రకాల వ్యవసాయ పంటల ఉత్పత్తులను ప్రభుత్వం మద్దతు ధరలకు దళారుల చేతులో మోసపోకుండా అమ్ముకునే భాగ్యం కల్పించాలని ఈ ప్రాంత రైతాంగం డిమాండ్ చేస్తుంది.

# భట్టుపల్లిలో దారుణం

మొదటి పేజీ తరువాయి..

గురువారం ఉదయం గ్రామంలోని బెల్టుషాపువద్దకు పోయి మద్యం ఇవ్వాలని బెదిరించగా షాపు యజమాని దూపం శ్రీనివాస్ ఉద్దర ఇవ్వనని చెప్పటంతో ఇంటికి వచ్చిన సదయ్య ఆవేశంతో ఇంటిలోని గొడ్డలిని తీసుకుని బెల్టుషాపు వద్దకు వెళ్లి షాపు యజమాని తలపై తీవ్రంగా దాడిచేయటంతో షాపు యజమాని తలపగిలి ప్రమాదకర పరిస్థితిలోకి వెళ్లాడు. వెంటనే ఆవేశంతో సదయ్య అదే గొడ్డలిని తీసుకుని ఇంటికి వచ్చి ఇంటిలో నిద్రిస్తున్న చిన్నారి రజిత (10)పైన అమానుషంగా గొడ్డలితో దాడిచేసి తలపైన తీవ్రంగా గాయపర్చటంతో అక్కడికక్కడే మృతి చెందింది. తరువాత ఇంటి ముందు గొడ్డలితో అడ్డువచ్చిన వారిపై దాడిచేసే ప్రయత్నం చేశారు. కాగా సదయ్య కొడుకు రాత్రి ఇంటిలో నిద్రించకపోవటంతో అతను బతికిపోయాడు. కాగా తన చెల్లిని దారుణంగా చంపిన తండ్రిపైకి కొడుకు దాడిచేయటానికి ప్రయత్నించగా కొడుకును కూడ చంపటానికి గడ్డపారతో సదయ్య దాడిచేయగా కొడుకు చేతికి గాయమైంది. ఇంతలోనే చుట్టుపక్కలవారు అక్కడిచేరుకుని సదయ్యపైన దాడిచేశారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి నిందితుడిని అదుపులోకి తీసుకోవటంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గ్రామస్థులు హంతకుని తమకు అప్పగించాలని అతనిని ఇక్కడే అంతమొందిస్తామని వారు పోలీసు వాహనానికి అడ్డుగా నిలిచి వాహనం వెళ్లకుండా రోడ్డుపైన కట్టెలు పెట్టారు. కాగా పోలీసు వాహనంలో ఉన్న హంతకుడు సదయ్యను గ్రామస్థులు తమకు అప్పగించాలని పోలీసువాహన్ని సైతం ధ్వంసం చేశారు. ఒక దశలో పరిస్థితి అదుపుతప్పిపోయింది. గ్రామస్తులు కారంపొడిని పోలీసులపైన చల్లి నిందితున్ని అక్కడే హతమారుస్తామని ప్రయత్నం చేశారు. పరిస్థితి అదుపుతప్పుతుందని తెలుసుకున్న వెంటనే సంఘటన స్థలానికి గోదావరిఖని ఏసిపి గిరి ప్రసాద్, మంథని సిఐ సతీష్, చేరుకోవటంతో పాటు అదనపు బలగాలను గ్రామానికి తీసుకవచ్చారు. దాదాపు 4గంటల పాటు గ్రామస్థులకు పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదానికి దిగారు. పోలీసులు ఎంత నచ్చచెప్పినను వారు శాంతించలేదు. చివరకు ఏసిపి రంగంలోకి దిగి మైకుద్వార వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. హంతకుడు సదయ్య ఎట్టిపరిస్థితితుల్లో బయటకు రాదని అతనిపైన చట్టపరంగా కఠిన శిక్ష పడేవిధంగా చూస్తామని అవసరమైతే ఫాస్ట్‌ట్రాక్‌కోర్టుద్వార విచారణ జరిపించే విధంగా చూస్తామని గ్రామస్తులకు హామి ఇవ్వటంతో వారు శాంతించారు. ఇదిలా ఉండగా గొడ్డలి దెబ్బతో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌ను కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. చిన్నారి రజిత మృతదేహానికి పోస్టుమార్టం చేసిన తరువాత గ్రామస్థులు అశ్రునయాలతో అంత్యక్రియలు నిర్వహించారు.





**సంయమనం పాటించిన పోలీసులు..:** భట్టుపల్లి గ్రామంలో కన్న కూతురిని దారుణంగా హత్య చేసిన సంఘటనతో గ్రామంలోని ప్రజలు నిందితుడిని అక్కడే చంపేయాలని డిమాండ్ చేస్తూ పోలీసుల అదుపులోఉన్న నిందితుడిని తమకు అప్పగించాలని వారు ఒక దశలో పోలీసుపైన పోలీసు వాహనం పైన దాడిచేశారు. మహిళలు కట్టెలు, కారంపొడి, బండలతో దాడిచేసును గోదావరిఖని ఏసిపి గిరిప్రసాద్, మంథని సిఐ సతీష్, ఎస్సై వెంకటేశ్వర్లు ఎంతో సంయమనం పాటించారు. పోలీసుల సంయమనంతో గ్రామంలో మరో సంఘటన జరుగకుండా జాగ్రత్త పడ్డారు. కాగా పోలీసుల సంయమనం పాటించటం పట్ల పలువురు అభినందిస్తున్నారు.

# ప్రభుత్వం మాట తప్పవద్దు

**జూనియర్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి**

**పంచాయతీ సెక్రటరీలకు బిజెపి పూర్తి మద్దతు**

**రూ.40 వేలు అందజేత**

**బిజెపి నాయకురాలు తుల ఉమా**



**జగిత్యాల,బ్యూరో ప్రభాతవార్త :** ప్రభుత్వం జూనియర్ పంచాయతీ సెక్రటరీలకు ఇచ్చిన మాట తప్పకుండా వెంటనే పర్మినెంట్ చేయాలని బిజెపి నాయకురాలు తుల ఉమా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని గురువారం సమ్మె చేస్తున్నారు.ఈ సమ్మెకు సంఘీభావం తెలిపిన బిజెపి నాయకురాలు తుల ఉమాతో పాటు పలువురు నాయకులు మద్దతు తెలిపి అనంతరం మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు టిపిపిఎస్ ద్వారా పరీక్షలు రాసి నియమకం అయ్యారని ప్రభుత్వం పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు వారిని ఉద్యోగాలలో పర్మినెంట్ చేయకపోవడం ఎంతో విడ్డూరమన్నారు.ప్రభుత్వం వెంటనే వీరిని ఉద్యోగాలలో పర్మినెంట్ చేసివారి డిమాండ్లను పరిష్కరించాలని పేర్కొన్నారు.వీరి సమస్యలు పరిష్కారయంత వరకు బిజెపి పంచాయతీ కార్యదర్శులకు పూర్తి మద్దతునిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అనిల్,మదన్, పంచాయతీ కార్యదర్శులు జిల్లా అధ్యక్షులు కొమురయ్య,మండల అధ్యక్షులు రాజిరెడ్డి,నదీమ్,ఇతర మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతుల లబ్ధికోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

రైతుల సౌకర్యం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని బీరెల్లి సర్పంచ్ జాగ చంద్రం అన్నారు. మండలంలోని బీరెల్లి గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిర్వాహకులు దాయ వెంకన్న కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తూ చుట్టుపక్కల గ్రామాల రైతులకు లబ్ధిపొందే విధంగా కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నారని తెలిపారు. బీరెల్లి పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రైతులకు అనుగుణంగా ఈ కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. రైతులకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వ కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించినట్లు అయితే అన్ని విధాలుగా సౌకర్యంగా ఉంటుందన్నారు. సహకార సంఘం డైరెక్టర్లు ఈ సంఘం ద్వారా రైతులకు సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఖరీఫ్ సీజన్ కాకుండా రబీ సీజన్‌లో కూడా రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించినట్లు అయితే లాభసాటిగా ఉంటుందన్నారు. ఏ విషయమైన సమస్యలు ఉన్నట్లు అయితే ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. వర్షాకాలంలో కాకుండా రబీ సీజన్‌లో కూడా కొనుగోలు కేంద్రం ఎంతో లబ్ధి చేస్తుందన్నారు. బీరెల్లి కేంద్రం ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ వంగరి అనసూర్య, సదానందం, మెంటని శ్రీనివాస్, వార్డుమెంబర్లు, మాజీ సింగిల్‌విండో డైరెక్టర్లు గాదె శివ, వంగరి పుల్లయ్య, వంగరి సురేష్, గడిదాసు సత్యం, నూశెట్టి లక్ష్మణ్, రాము, గాదె సురేష్, భాసాని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ములుగు డీఎస్పీకి ఆంత్రిక్ సురక్ష సేవా పథకం

**హోం మంత్రి చేతుల మీదుగా అందజేత**

**అభినందించిన ములుగు ఎస్పీ, ఓఎస్డి**

**ములుగు, మే 11, ప్రభాతవార్త :**

ములుగు డీఎస్పీ రవీందర్ తో పాటు వెంకటాపురం సిఐ శివ ప్రసాద్, సిసిఎస్ సిఐ రవీందర్ లకు ఆంత్రిక్ సురక్ష సేవా పథకం వరించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో హోం మంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకం మావోయిస్టు ప్రభావ్యం ఉన్న ప్రాంతాల్లో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు ఆఫీసర్లకు ప్రతి రెండేళ్లకు ఒకసారి అందజేశారు. 2019 సంవత్సరానికి గాను ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్, సిఐ వెంకటాపురం శివ ప్రసాద్, సిసిఎస్ సిఐ రవీందర్‌లను ఈ అవార్డుకు ఎంపిక చేసి అందజేశారు. అవార్డు అందుకున్న డీఎస్పీని, సిఐలను ములుగు ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్‌లు అభినందించారు.

## వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కేకే మహేందర్‌రెడ్డి

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు గోగు తిరుపతి యాదవ్, రామన్నపల్లె గ్రామానికి చెందిన కవిత యాదవ్‌ల వివాహానికి రామన్నపల్లె గ్రామంలోని పెళ్లి కూతురు స్వగృహంలో వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. మహేందర్‌రెడ్డి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, నాయకులు కటకం రాజు, కొత్త రవిగౌడ్, శ్రీకాంత్‌గౌడ్, మునిగెల రాజు, నాగరాజు యాదవ్, తిరుపతి యాదవ్, ఎల్లయ్య యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, భరత్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుడు రాజు కుటుంబానికా ఆర్థికసాయం అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ములిగే రాజు గత ఐదు రోజుల క్రితం పెద్దూరు గ్రామంలో బిల్డింగ్ వర్క్ చేస్తూ సెకండ్ ఫ్లోర్ నుండి కిందపడి మృతిచెందగా నిరుపేద రాజు కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి భాస్కర్ రూ.5 వేలు, 50 కేజీల రైస్ బ్యాగ్ అందజేశారు. ఈ మేరకు నిరుపేద రాజు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి భాస్కర్, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు వడ్నాల శేఖర్, వచ్చ్యల్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆకారపు సుధాకర్, ఆదర్శ పేంటర్ సంఘం అధ్యక్షుడు నక్కా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయండి

- ఎంపీపీ బైరగోని లావణ్య

చందుర్తి, ప్రభాతవార్త :



ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరిగే సీఎం కప్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండలం పరిషత్ కార్యాలయంలో క్రీడల విజయవంతంపై ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అధ్యక్షతన సీఎం కప్ కమిటీ సన్నాహక సమీక్షా సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ నెల 15, 16, 17 తేదీల్లో సీఎం కప్ క్రీడలను ప్రభుత్వం తరపున నిర్వహించడం జరుగుతుందని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం కోసం గ్రామీణ క్రీడాకారుల యొక్క నైపుణ్యాన్ని వెలికి తీయాలని ఉద్దేశంతో సీఎం కప్ క్రీడలను మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని గ్రామీణ క్రీడాకారులు, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రవీందర్, డిప్యూటీ తహసీల్దార్ లీలారాణి, ఎంపీవో ప్రదీప్, ఏపీవో రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎస్ఐ లక్ష్మారెడ్డి

తంగళపల్లి, ప్రభాతవార్త :




10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన తంగళపల్లి మండల కేంద్రంలోని శుభోదయం పాఠశాల విద్యార్థులను తంగళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారిలో కె.రచన 9.8 జీపీఏ, ఎ.వైష్ణవి 9.5, ఎం.భవ్య 9.5, కె.శివప్రసాద్ 9.5, జి.ప్రదీప్ 9.5జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల యాజమాన్యాన్ని అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## చెట్లు నరికిన 8 మందిపై కేసు నమోదు

గంభీరావుపేట, ప్రభాతవార్త :



నిబంధనలకు విరుద్ధంగా గంభీరావుపేట మండలం గోరంటాల అటవీ ప్రాంతంలో చెట్లు నరికిన ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు మండల ఫారెస్ట్ సెక్షన్ అధికారి అంజలి తెలిపారు. మండల పరిధిలోని రాజేశ్వరరావునగర్ కాలనీకి చెందిన ఎనిమిది మంది వ్యక్తులు గోరంటాల శివారులో దాదాపు రెండు ఎకరాలలో చెట్లు నరికినట్లు వివరించారు. ఇందుకు సంబంధించిన 8 మందిపై కోర్టు కేసు నమోదు చేయగా వారిని రిమాండ్ చేయవలసి ఉందని పేర్కొన్నారు. మునుముందు ఎవరైనా అటవీ భూముల్లో చెట్లు నరికినా అటవీ భూమి అన్యాక్రాంతానికి పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన ఏగోలపు కుమార్ గౌడ్ చారిట్రబుల్ ట్రస్ట్



పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామంలో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన మర్రి రమేష్ యాదవ్ కీ॥శే స్వరూప కూతురు వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ బియ్యం, పెళ్లి కూతురు సౌమ్యకు పెళ్లి చీరను గురువారం అందించారు. ట్రస్ట్ అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ గత 19 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు పెద్దపల్లి నియోజక వర్గంలోని నిరుపేద కుటుంబాలకు పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కారే సరిత శ్రీనివాస్, మర్రి కుమార్ యాదవ్, జి.లక్ష్మణ్, ఎన్.మహేష్ చారి, దారవేన రాఖీ యాదవ్, కొయ్యడ నరేష్ యాదవ్, మనోజ్ యాదవ్, ఆరె గణేష్ గౌడ్, చేగొండ శ్రవణ్ యాదవ్, దాడి కుమార్ యాదవ్ తదితరులున్నారు.




## ప్రైవేట్ వాహనాల తనిఖీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



టీఎస్ ఆర్టీసీ, రవాణా శాఖ సంయుక్త నిర్వాహణలో ఆర్టీసీ ఆదాయానికి గండి కొట్టే కోరుట్ల-రాయికల్ రూట్లలో నడిచే ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేశారు. పరిమితికి మించి ప్రయాణీకులకు తీసుకెళ్తున్న 30వాహనాలను చెక్ చేసి 6వాహనాలకు సీజ్ చేసి, సుమారు రూ. 70వేల వరకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రంజిత్, డిపో మేనేజర్ లక్ష్మీప్రసూన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదలకు అన్నప్రసాదం అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణానికి చెందిన చింతకింది చంద్రశేఖర్-లలిత ఇంట్లో గురువారం సత్యనారాయణ స్వామి వ్రతం చేపట్టారు. ఈ వేడుకల్లో అన్నం మిలిగిపోవడంతో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్ సేవాదళ్ సభ్యులకు సమాచారం అందజేశారు. స్పందించిన సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు మిగిలిన అన్నాన్ని నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఎవరి ఇండ్లలో మిగిలిన అన్నాన్ని పడవేయకుండా తమకు సమాచారం అందజేస్తే అట్టి అన్నాన్ని నిరుపేదలకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ సభ్యులు దినేష్, రోహిత్, కార్తీక్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కానికి కృషిచేస్తాం

- సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని - ప్రభాతవార్త



రైతుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతుగా కృషిచేస్తామని మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లాలోని సింగిల్‌విండో చైర్మన్లు జిల్లా అధ్యక్షుడు ముత్యాల బలరామరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా సహకార అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తడిసిన ధాన్యాన్ని మాయిచ్చర్‌తో సంబంధం లేకుండా ఏలాంటి కోతలు విధించకుండా త్వరిత గతిన రైస్‌మిల్లర్లు దించుకునేలా చూడాలని అన్నారు. లారీ కాంట్రాక్టర్లు లారీలు సకాలంలో కేంద్రాలకు పంపించాలని హమాలీలు కూడ సహాకరించేలా జిల్లా కలెక్టర్, డిసివో ఉన్నతాధికారులు తగిన విధంగా చర య్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ఏలాంటి కష్టం రాకుండా సింగిల్‌విండో చైర్మన్లు, పాలకవర్గాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. జడ్పీ చైర్మన్ పుట్ట మదుకు సైతం ఈ సమస్యపైన వినతిపత్రం అందించటం జరిగిందన్నారు. ఈ కార ్యక్రమంలో జిల్లాలోని పలువురు సింగిల్‌విండో చైర్మన్లు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

మోత్కూరు ప్రభాతవార్త:

ప్రభుత్వం మొండి పట్టు వీడి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను చర్చలకు పిలిచి వారి సమస్యలు వెంటనే పరిష్కారించి సమ్మె విరమింప చెయ్యాలని జిల్లా పార్టీ పిలుపు మేరకు గురువారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో జేపీఎస్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మోత్కూరు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి రామ్‌రెడ్డి ప్రభాకర్‌రెడ్డి(సీనియర్ జూనియర్ అసిస్టెంట్లు)కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బోల్లు యాదగిరి, సీపీఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం ఇచ్చిన




నోటిఫికేషన్ ప్రకారం ప్రొబేషన్ ముగిసినందున రెగ్యులర్ చేసి, జీఓ విడుదల చెయ్యాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, గడిచిన నాలుగేండ్ల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని, ప్రస్తుతం పనిచేస్తున్న, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జెపిఎస్‌లుగా ప్రమోట్ చెయ్యాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని, ముఖ్యమంత్రి వారి సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించి, సమ్మె విరమింప చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు దడిపల్లి ప్రభాకర్, వెండి యాదగిరి, పిట్టల చంద్రయ్య, చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విరిగిన విద్యుత్ స్తంభం...

## - స్పందించని సెస్

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో గత 15 రోజుల క్రితం వడగళ్ల వాన గాలి దుమారానికి గాలిపెల్లి రాజయ్య అనే రైతు పొలంలో విద్యుత్ స్థంభం విరిగినా సెస్ అధికారులు పట్టించుకోవడం లేదంటూ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సెస్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. సెస్ ఎన్నికల సమయంలో ఒక్క ఫోన్ కాల్ కొడితే మీ ముందుంటాం అని చెప్పిన మాటలు ఏమయ్యాయని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. బడ్జెట్ లేకపోవడంతో నూతన స్తంభాలను ఏర్పాటు చేయడం లేదని తెలిసింది. విద్యుత్ స్తంభం విరగడంతో రైతు రాజయ్య సెస్ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా సెస్ అధికారులు నూతన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రాచకొండ అభివృద్ధికై నిరంతర కృషి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

సంస్థాన్‌నారాయణపురం, మే 10 ప్రభాతవార్త

రాచకొండ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. రాచకొండ గ్రామంలో రూ.25 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయన గురువారం ప్రారంభించారు. రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, కడీలబావితండాలో రూ.25 లోలతో సిసి రోడ్లు, డ్రైనేజి పనులు, తుంబావితండాలో రూ.25 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజి, వెంకంబావితండాలో రూ.25 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజి, 20 లక్షలతో పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. అదే విధంగా రాచకొండలోని మహా శివాలయ అభివృద్ధి పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. తుంబావితండాలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు



కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. గిరిజ రైతులతో ముచ్చటించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత వ్ం కొనుగోలు చేస్తుందన్నారు. అనంతరం మహాద్మాదాబాద్ గ్రామంలో సత్యనారాయణ స్వామి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, ఎంపిటిసి శివరాత్రి కవిత సాగర్, సర్పంచులు, యాదవరెడ్డి, పానుగోతు పాండురంగా నాయక్, పిఆర్ డిఇ, ఎంపిడిఓ రాములు, ఉప సర్పంచులు కరంటోతు విజయలక్ష్మి భాస్కర్, ఎంపిటిసిలు, ఎఎంసి డైరెక్టర్ మన్నె ఇంద్రసేనారెడ్డి, పల్లె గోవర్ధన్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తుల లోమ్మయ్య, పద్మశాలి యువజన సంఘం నాయకులు సింగం కృష్ణ తదితరులున్నారు.

# జన ఆరోగ్య సమితిని సద్వినియోగం చేసుకోవాలి

## - మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్

మంథని - ప్రభాతవార్త



జన ఆరోగ్య సమితి కార్యక్రమం ద్వార ప్రతినెల మొదటి గురువారం నిర్వహిస్తారని దీనిని పట్టణంలోని అన్ని వార్డుల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్ అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన జన ఆరోగ్య సమితి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయనమాట్లాడుతూ ప్రతినెల మొదటి గురువారం నిర్వహించే ఈ కార్యక్రమంలో బిపి, షుగర్, క్యాన్సర్, సానిటేషన్, పోషకాహారం లాంటి విషయాలపై అవగాహన కల్పిస్తు ప్రజలను చైతన్యపర్చటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గర్రెపల్లి సత్యనారాయణ, వేముల లక్ష్మి సమ్మయ్య, వికె రవి, చొప్పకట్ల హన్మంతరావు, సీపతి బానయ్య, ఎఎన్ఎం తాటి శ్వేత, స్వప్న, లలితతో పాటు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# సగర సంఘం ఆధ్వర్యంలో హెల్త్ కార్డు సభ్యులకు ఉచిత వైద్య శిబిరం

సంస్థాన్‌నారాయణపురం, మే 10 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం సగర సంఘం కార్యాలయం వద్ద లేబర్ హెల్త్ కార్డు సభ్యులకు ఉచిత హెల్త్ క్యాంపు గురువారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం, ఎంప్లాయిమెంట్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు లేబర్ కార్డు అందుకున్న ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం



నాయకులు రాసాల వెంకటేశం, డా॥గణేస్, సురేందర్, భూహేష్, సగర సంఘం నాయకులు గొల్లూరి సత్యనారాయణ, గొల్లూరి చంద్రయ్య, సగర యువజన నాయకులు శివ, గొల్లూరి సాయి తదితరులున్నారు.

# బిజెపి నాయకుడు క్రాంతిని పరామార్శించిన వివేక్ వెంకటస్వామి

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ నాయకులు ముత్తారం మండలం ఇంఛార్జీ పోతరవేణ క్రాంతికుమార్ తల్లి లక్ష్మి ఇటీవల మృతిచెందగా బుధవారం రాత్రి బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి పరామార్శించారు. మున్సిపల్ పరిధిలోని బోయినిపేటలోని క్రాంతికుమార్ నివాసానికి వెళ్లి ఆయనను పరామార్శించారు. ఈ సందర్బంగా లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి, బిఎస్‌పి నియోజకవర్గం ఇంఛార్జీ చిలువేరి సతీష్‌కుమార్, పెద్దపల్లి ఐటీసెల్ కనీ ్వనర్ బీమారపు సంపత్, మండల ఇంఛార్జి తోట మధూకర్, రేపాక శంకర్, బూడిద తిరుపతి, కోరబోయిన మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిగుట్టపై సత్యనారాయణ స్వామి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మే 10 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామంలోని గుడిగుట్టపై సత్యనారాయణ స్వామి విగ్రహా ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, సర్పంచు మల్లేపల్లి సునిత ప్రముఖ్‌రెడ్డి, ఉప సర్పంచు మాధురి సమరసింహారెడ్డి, గ్రామస్తులు తదితరులున్నారు.

# పడమటి సోమారంలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

బీబీనగర్, మే 11 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాన్ని మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గురువారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్బంగా కంటి వెలుగు శిబిరంలో కల్పించిన సౌకర్యాలు, పరీక్షల తీరును వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు తలబోయిన గణేష్ యాదవ్, వైద్యాధికారి డా॥యాదగిరి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు తదితరులున్నారు.



# జగిత్యాల వార్త

## జగిత్యాల ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంతో శిశువు మృతి

జగిత్యాల, ప్రభాతవార్త :



ఓ వైపు తెలంగాణ రాష్ట్ర సర్కార్ ప్రభుత్వాసుపత్రుల్లోనే పురుడు పోసుకోవాలని, అన్ని ఏర్పాట్లు కల్పిస్తున్నామంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. కానీ పలు ఆసుపత్రుల్లో మాత్రం వైద్యుల నిర్లక్ష్యంతో రోగులు ఏమైపోతారో తెలియని పరిస్థితి నెలకొంటుంది. తాజాగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో వైద్యులు నిర్లక్ష్యం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలో గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన శిశువు మరణించిన సంఘటనలో బాధిత కుటుంబ సభ్యులు చేసిన ధర్నాలో బిజెపి జగిత్యాల అసెంబ్లీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి తదితరులతో కలిసి అట్టి ధర్నాలో పాల్గొన్న బిజెపి జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్‌మోహన్, ఈకార్య క్రమంలో యువమోర్చా సారంగాపూర్ అధ్యక్షులు దీటి వెంకటేష్, సామల సతీష్, మోహన్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి తగున్యాయం చేసి, మాత శిశు కేంద్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంత నిర్లక్ష్యంతో ఎలా వ్యవహరిస్తారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగుల కుటుంబ సభ్యులతో పాటు బంధువులు కూడా ఆసుపత్రి వద్ద ఆందోళన చేస్తున్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమయ్యారు. నిర్లక్ష్యం చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రతిపక్ష పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎలిగేడులో గుడుంబా స్థావరాలుపై దాడి

ఎలిగేడు, ప్రభాతవార్త :



ఎలిగేడు మండల కేంద్రంలో గుడుంబా అమ్ము తున్నారని పక్కా సమాచారంతో పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎస్సై మనిషా రాథోడ్ ఆధ్వర్యంలో గుడుంబా శిబిరాలపై దాడి చేసి 100 లీటర్ల గుడుంబా పటికను నిల్వ ఉంచుకున్న కోట బూదమ్మ, కోట రాజయ్య అరెస్టుచేసి తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై మనీషా రాథోడ్ తెలిపారు. కొంతకాలంగా రహస్యంగా వడ్డెరకాలనీలో గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్నారని నిషేధిత గుడుంబా తయారుచేసి అమ్మితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రైడ్ లో హెడ్ కానిస్టేబుల్ శరత్, కానిస్టేబుల్స్ దిలీప్, మోషేను, కార్తీకులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ వివాహాలకు సర్పంచ్ పెండ్లీ కానుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బొంగోని అరుణ ఎల్లయ్య ల కుమార్తె సాహిత్య వివాహం సాయితో గురువారం దేశాయిపల్లి ఫంక్షన్ హాల్ లో జరుగగా దీనికి గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య, మాజీ సర్పంచ్ సత్యనారాయణ లు హాజరై పెండ్లీ కానుకగా సాహిత్య కు సర్పంచ్ 5016 లు నగదు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదే విధంగా మండలంలో కొత్తపల్లి గ్రామానికి చెందిన పోడ ప్రతాప్ నర్సమ్మ కనుకయ్యల రమ్య వివాహం రెడ్డిపల్లి కి చెందిన రాజుతో అదే గ్రామంలో గురువారం జరుగగా సర్పంచ్ హాజరై పెండ్లీ కానుకగా 5016 లు నగదు అందజేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు చింతల రాజయ్య, సత్తిరెడ్డి, పైడిమల్ల శ్రీనివాస్, పోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి మున్నూరుకాపులు వెన్నెముక్కలు

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల, ప్రభాతవార్త :

వ్యవసాయ రంగానికి మున్నూరుకాపులు వెన్నెముకలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కేంద్రంలో మున్నూరుకాపు కళ్యాణ మండల నిర్మాణం కోసం రూ. 30 లక్షల నిధుల ఉత్తర్వులు సంఘ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్నూరుకాపుల అభి వృద్ధికి పార్టీలకతీతంగా సహకారాన్ని అందిస్తా మన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కుల వృత్తులకు ప్రోత్సాహకాలు అందిస్తూ అన్నివర్గాలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం సంఘ నాయకులు ఎమ్మె ల్యేను ఘనంగా సన్మానించి నిధులు మంజూరు చేసేందుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ మున్నూరుకాపు సంఘం సెక్రెటరీ జనరల్ హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి



కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బంధు, రైతుభీమా, ఉచిత కరెంట్ వంటి పథకాలు అమలు చేస్తున్నారని, అలాగే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గత 70 ఏళ్లలో జగిత్యాల నియోజకవర్గంలో జరుగని అభివృద్ధిని తన 4 ఏళ్ల పదవికాలంలోనే చూపించా రన్నారు. నియోజక వర్గంలో పలు కులాల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయడంతో ఆ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. జిల్లా అధ్యక్షులు బాధినేని రాజేంధర్ మాట్లాడుతూ కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం సెక్రెటరీ జెనెరల్ హరి అశోక్‌కుమార్, జిల్లా అధ్య క్షులు బండారి రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి తోట మల్లికార్జున్, కౌన్సిలర్లు సమిండ్ల శ్రీనివాస్, కూసరి అనిల్ కుమార్, పిట్ట ధర్మరాజు, చుక్క నవీన్, కొలగాని సత్తన్న, కూతురు శేఖర్, దావ సురేష్, దీటి అంజ య్య, బండారి విజయ్, క్యాస రఘు నంద న్‌రెడ్డి, వొడ్నాల రాజశేఖర్, కాశెట్టి తిరుపతి, పుప్పాల కిషోర్ కుమార్, లైసెట్టి వెంకట్, హరి కిరణ్, తూంగురి సురేష్, అంగలి రాజం, భూమయ్య, ఆడప గంగన్న, చిట్ల రవి, ములాసపు రాజన్న, కొలగాని మధుసుదన్, గోవిందుల రాజన్న, జంగిలి మల్లికార్జున్, మంగ ళారపు మహేష్, నాదేపు శంకర్, గురు నాథం లింగారెడ్డి, సిరిపురం రాజేశం, బండారి విజయ్, శీలం సురేంధర్, శీలం ప్రవీణ్, అత్తినేని శ్రీనివాస్, కొలగాని శ్రీనివాస్, ఎనుగుల రాజేం ధర్, నీలి ప్రతాప్, తీగల సూర్య ప్రసాద్, కొలగాని రాజు, కొలగాని లచ్చన్న, తోట లక్ష్మణ్, సంఘ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మి నృసింహా ఆలయాన్ని దర్శించుకున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్

ధర్మపురి, ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డి గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం పక్షాన అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే స్వామివారి శేష వస్త్రంతో పాటు చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటీ సభ్యులు అక్కనపెల్లి సురేంధర్, వేముల నరేష్, స్తంభంకాడి మహేష్, చుక్క రవి, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎలిగేడు, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం కంటి వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం గ్రామాల్లో కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తూ కంటి సమస్యలను పరిష్కరిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి గొల్లె కావేరి భూమేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్యలు అన్నారు. గురువారం ధూళికట్ట గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నిస్సి క్రిస్టినా హెల్త్ ఎద్యుకేటర్ రాజేశ్వరి, క్యాంపు వైద్యాధికారి స్వప్న, ఏఎన్ఎం దేవేంద్ర, లత లతో పాటు ఆశలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమిలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను పరిశీలన

(వార్తకు స్పందన)

### దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతరావు

### అక్రమ నిర్మాణం తొలగించాలని ఈవో వేణుగోపాల్‌కు ఆదేశాలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



అన్యక్రాంతమవుతున్న రెవెన్యూ దేవాలయ భూములు అనే కథనం ఏప్రిల్ 14న ప్రచురణ కాగా దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్‌రావు అక్రమ నిర్మాణాలను పరిశీలించి వెంటనే తొలగించాలని జగిత్యాల ఈవో వేణుగోపాల్‌కు ఆదేశాలు జారీ చేశారు. జగిత్యాల పట్టణంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి ధర్మశాల యొక్క భూమిలో అక్రమదారులు నిర్మించిన అక్రమ నిర్మాణాలను దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతరావు, కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్ ఆలయ ఈవో పి. వేణుగోపాల్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఈవో పి. వేణుగోపాల్‌కు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఈవోలు, సాదయ్య, కాంతరెడ్డి, సిబ్బంది రవి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షపరులకు అన్నదానం నిర్వహించిన ఎన్నారై

ఎలిగేడు, ప్రభాతవార్త :



జూలపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ధార బోయిన నర్సింగ యాద్ మామ అత్త మ్మలు కీర్తి శేషులు సామల శ్యామల లక్ష్యం రాజముల కొడుకు సామల ఆదిత్య యూఎస్ఏ వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం గురువారం అబ్బాలయంలో హను మాన్ దీక్ష పరులకు అన్నదానం నిర్వహించారు.




# మహిళల భద్రత, సైబర్ క్రైమ్‌పై అవగాహన




**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ డిపార్ట్‌మెంట్ సహకారంతో మహిళల భద్రత, సైబర్ క్రైం, డ్రగ్స్, ర్యాగింగ్ నిరోధంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు డ్రగ్స్ మొదలు చెడు వ్యసనాలకు సరికాకుండా తల్లిదండ్రుల కళలను నేరవేరాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి విచ్చేసిన అధికారులు మహిళల భద్రత, సైబర్ క్రైం, ర్యాగింగ్ పై చేయు సూచనలు శ్రద్ధగా వినాలని విద్యార్థులను కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... డ్రగ్స్ ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల కల నేరవేర్చాలన్నారు. ఏఆర్ డిసిపి ప్రతాప్ మాట్లాడుతూ... సైబర్ మోసాలకు గురి కావద్దని అన్నారు. సైబర్ మోసాలు, ర్యాగింగ్ నిరోధానికి చేసే సూచనలను శ్రద్ధగా వినాలని తెలిపారు. కళాశాలలో ర్యాగింగ్ వల్ల విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు వివరిస్తూ డ్రగ్స్ మొదలగు వంటి వెల్లవద్దని అలాగే ర్యాగింగ్ చట్టాలు చాలా తీవ్రంగా ఉంటాయని తెలిపారు. ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... సైబర్ మోసాలకు గురికావోద్దని సూచించారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరైనా మోసాలకు గురి అయినట్లయితే వెంటనే డయల్ 100 లేదా 1930 నెంబర్లకు ఫోన్ చేయాలని లేదా ఎస్ఓఎస్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు తెలిపారు.

## ఇంటర్‌లో సిఓఈ విద్యార్థుల ప్రతిభ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**




ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం అల్గునూర్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి. దేవేందర్ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగం నుండి రాష్ట్రస్థాయి ఐదవ మార్కు 1000 కి గాను 990 మార్కులు, జి. శృతి సాధించినట్లు తెలిపారు. ఎంపిసి విభాగం నుండి 985 మార్కులు కె. అంకిత సాధించారు. అంతేకాకుండా ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 900 కు పైగా మార్కులు 46 మంది సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగం నుండి రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులు 464 ఇద్దరు విద్యార్థినిలు ఎస్. గాయత్రి, ఏ, వర్షిని సాధించారు. 463 మార్కెలు నలుగురు విద్యార్థులు జి. సిద్ధార్థ, కె. నందన, ఎం. శ్రీనిధి, కె. హర్షిని సాధించారు. మొత్తం మీద ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 22 మంది 450 కి పైగా మార్కులు సాధించారు. ఈ విధంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల కరీంనగర్ ప్రాంతీయ సమన్వయాధికారి అనంత లక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ ను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## సారంపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరు అక్కడికక్కడే మృతి**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండలం సారంపల్లి వద్ద ప్రధాన రహదారిపై గురువారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దేశాయిపల్లె గ్రామానికి చెందిన గట్టు బాల్‌రెడ్డి అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తల పగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతునికి భార్య ఉమ, ఇద్దరు కూతుళ్లు కృతిక, సాత్వికలు ఉన్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## పెళ్లికి ఆర్థిక సహాయం

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

మండలంలోని బామ్లానాయక్ సర్పంచ్ బదావత్ రాజు నాయక్ మరోసారి పేదింటి పెళ్లి కూతురుకు అండగా నిలిచారు. గత నాలుగు సంవత్సరాల నుంచి రాజు నాయక్ సర్పంచ్‌గా ఎన్నికైనప్పటి నుంచి గ్రామంలో జరిగే ప్రతి ఆడపిల్ల పెళ్లికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. ఇందులో భాగంగానే గ్రామంలో గురువారం జరిగిన బదావత్ రాజేశ్వరీ తిరుపతి కూతురు సరిత వివాహానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రతీ పేద ఇంటి ఆడబిడ్డ పెళ్లికి రాజు నాయక్ దంపతులు తమవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం గ్రామస్తులతోపాటు చుట్టూ పక్కల వారు అభినందిస్తున్నారు.

## తేమ సాకుతో రైతులను నిండా ముంచుతున్న వ్యాపారులు

**-- 40 కిలోల బస్తాకు 5 నుండి 6 కిలోల కటింగ్**

**-- మార్కెట్ గేటుకు ట్రాక్టర్లు అడ్డుపెట్టి నిరసన తెలిపిన రైతులు**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



రైతులు ఎండనక వాననక అహర్నిశలు శ్రమించి తమ రక్తాన్ని చమటగా మార్చి పండించిన పంటలను అమ్ముకోవడానికి వచ్చిన రైతులను వ్యాపారులు తేమ సాకుతో కటింగ్ పెట్టి నిండా ముంచుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని రైతులు వాపోతున్నారు. జమ్మికుంట మార్కెట్‌లో రైతులను నిండా ముంచుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. తేమ సాకు చెప్పి కటింగ్ ల పేరుతో 40 కిలోల బస్తాకి 5 కిలోల నుండి 6 కిలోల కటింగ్ చేస్తున్నారని దీని పైన అధికారులు ఎవరు పట్టించుకోవడంలేదని రైతులు ఏం చేయాలో తెలియక మార్కెట్ గేటు వద్ద లోడ్‌చేసిన ట్రాక్టర్ అడ్డం పెట్టి తమ నిరసన తెలిపారు. ఒక క్వింటాల్ 10 నుండి 15 కిలోలు కటింగ్ చేస్తే మేము ఎలా బతికిలేదని రైతులు లబోదిబోమంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు.

## మిల్లర్లలో మార్పు వచ్చేనా ?

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

అకాల వర్షాలతో నిండా మునిగిన రైతులను కోత పేరుతో మిల్లర్లు నిలువు దోపిడీ చేస్తుండటంపై మావోయిస్టులు కన్నెర్ర చేశారు. వారి హెచ్చ రికలతో నైనా మిల్లర్లలో మార్పు వచ్చేనా అనే అభిప్రా యాలు సర్వత్రా వ్యక్తమ వుతున్నాయి. మావోయిస్టు పార్టీ జయశంకర్, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ బుధవారం అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎకరాకు 50వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మిల్లర్లు కూడా ఈ విషయంలో తమ వైఖరిని మార్చుకోవాలని అన్నారు. 5 కిలోల నుంచి పది కిలోల వరకు మిల్లర్లు తరుగు తీస్తున్నారని, రైతులు పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారని జెఎండబ్ల్యూపి డివిజన్ కమిటీ కార ్యదర్శి వెంకటేష్ పేర్కొన్నారు. పేద రైతుల అప్పులు మాఫీ చేయాలని, కౌలు రైతులకు నష్టపరిహారం వర్తింపజేయాలని వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ హెచ్చరికలతోనైనా రైతులకు మేలు జరగాలని పలువురు రైతులు ఆశిస్తున్నారు. పాలకులు, ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, మిల్లర్ల కోతల విషయంలో మిల్లర్లతో మాట్లాడిన న్యాయం జరుగడం లేదని రైతులు వాపోతున్నారు.

## అంజన్న జయంతోత్సవాలలో పోచంపల్లి పట్టు వస్త్రాల సమర్పణ

**మల్యాల, ప్రభాత వార్త:**



సికింద్రాబాద్ శ్రీ గణేష్ టెంపుల్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం కార్యదర్శి ఎస్ఎస్ జయరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న కొండగట్టు పెద్ద హనుమాన్ జయంతోత్సవాల చరిత్రలోనే మొట్టమొదటిసారిగా పోచంపల్లి చేనేత పట్టు వస్త్రాలను శ్రీ స్వామివారికి సమర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు గురువారం కొండగట్టులో పరిశుభ్రమైన పరిసర ప్రాంతంలో నిష్టతో చేనేత మగ్గం పనులను ఆలయ ఏవో వెంకటేష్ ట్రస్టీ బోర్డు చైర్మన్ మారుతి ప్రారంభించారు. జయంతి మొదటి రోజు శుక్రవారం శోభాయాత్రతో పట్టు వస్త్రాలను స్థానిక ఎమ్మెల్యే రవి శంకర్ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి సమర్పించనున్నట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, పోచంపల్లి చేనేత కళాకారులు గుర్రం శ్రీను, సంతోష్, జాపయ్య, కరుణాకర్, గణేష్ లు పాల్గొన్నారు.

## పోస్టాఫీస్ మహిళల ఖాతాలకు పెరుగుతున్న ఆదరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



ఇటీవల నూతనంగా ప్రారంభించిన పోస్టాఫీస్ మహిళా ఖాతాలకు అనూహ్య స ్పందన లభిస్తుందని గోదావరిఖని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ నరేష్ అరికాల ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి గ్రామంలో 100 ఖాతాలకు పైగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈఖాతాలో అమ్మాయిలు లేదా మహిళలు కనీసం వెయ్యి, గరిష్టంగా రూ.2లక్షలతో ఈ అకౌంట్‌ను ప్రారంభించవచ్చునని తెలిపారు. ఈ డిపాజిట్లపై 7.5శాతం వడ్డీ ప్రతి త్రైమాసికానికి చక్ర వడ్డీతో దాదాపు 8శాతం వస్తుందని వివరించారు. ఒకసారి ఖాతా ప్రారంభించిన తరువాత 3 నెలల వరకు మళ్లీ తెరవరాదని, మొత్తంగా రెండు లక్షలు మంచిరాదని, ఒక సంవత్సరం తరువాత 40శాతం అమౌంట్‌ను విత్ డ్రా చేసుకోవచ్చుని తెలిపారు. ఈ సువర్ణ అవకాశం ఇంకా కొన్ని రోజులు మాత్రమే అందుబాటులో ఉందని, మీ దగ్గరలోని పోస్టాఫీస్‌లో సంప్రదించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జీబ్రా క్రాసింగ్‌లు లేవు...నిధులు అసలే లేవట...

- సిరిసిల్ల పట్టణంలో కనిపించని జీబ్రా క్రాసింగ్‌లు
- అవస్థలు పడుతున్న పాదచారులు

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణ సుందరీకరణ కోసం మంత్రి కేటీఆర్ వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినప్పటికీ అధికారుల నిర్లక్ష్య వైఖరితో కొన్నిచోట్ల లోటుపాట్లు జరుగుతూనే ఉన్నాయి. గత రెండు సంవత్సరాలుగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో జీబ్రా క్రాసింగ్‌లు లేకపోవడంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పట్టణ సుందరీకరణలో భాగంగా జీబ్రా క్రాసింగ్‌లు వేసినప్పటికీ రెండు సంవత్సరాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు జీబ్రా క్రాసింగ్‌లు చెడిపోయాయి. ముఖ్యంగా కలెక్టరేట్, రగుడు వద్ద మూడు రోడ్లు కలుస్తున్నాయి. రెండు బైపాస్‌లతో పాటు సిరిసిల్ల-కరీంనగర్ ప్రధాన రహదారి ఇక్కడే కలుస్తుంది. అక్కడి నుండి పెద్దూరు వరకు ఎడమవైపు తంగళపల్లి బ్రిడ్జి వరకు ఒక జీబ్రా క్రాసింగ్ కూడా లేకపోవడం శోచనీయం. ముఖ్యంగా పట్టణంలో ఉదయం సాయంత్రం పూట విపరీతంగా రద్దీ ఉంటుంది. ఈ సమయంలో పిల్లలు, మహిళలు, వృద్ధులు నడవాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులు ఎటువైపు నుండి వచ్చి ఢీకొడతారో తెలియని పరిస్థితి ఉంది. ఆర్అండ్‌బి అధికారులకు సంవత్సరం క్రితమే ఓ సామాజిక కార్యకర్త దరఖాస్తు చేసినప్పటికీ నిధులు లేవని నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని తెలియజేశారు. కానీ ఇప్పటి వరకు ఒక్క జీబ్రా క్రాసింగ్ కూడా వేయలేదు. ఇదే విషయంపై ఆర్అండ్‌బి ఈఈని వివరణ కోరగా సిరిసిల్ల పట్టణానికి సంబంధించి మున్సిపల్‌శాఖ వారే జీబ్రా క్రాసింగ్ వేయాలని తమ శాఖలో నిధులు లేవని తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేయగా ఫోన్ ఎత్తలేదు.

# అధ్వాన్నంగా ఆశిరెడ్డిపల్లి రహదారి

- పట్టించుకోని అధికారులు

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం రామన్నపేట గ్రామం నుండి ఆశిరెడ్డిపల్లి గ్రామం వరకు కిలోమీటర్ రహదారి కంకరతేలి పూర్తిగా అధ్వాన్నంగా మారినా పట్టించుకునే వారే లేకుండా పోయారు. గత 10 సంవత్సరాల క్రితం పంచాయతీరాజ్ శాఖ ద్వారా రహదారి నిర్మాణం చేపట్టారు. కంకర వేసి నిర్మాణాన్ని అర్థాంతరంగా నిలిపివేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో గ్రామ చెరువు నుండి ఊట నీరు రావడంతో రహదారిలో కంకర తేలడంతో కాలినడక కూడా ఇబ్బందిగా మారే పరిస్థితి ఏర్పడింది. ఈ రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామ సర్పంచి అంచ సుమ శ్రీహరిరెడ్డి గ్రామపంచాయతీలో తీర్మానం చేసి అధికారులకు అందజేశారు. ఇప్పటికీ కూడా ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడం ఎంతవరకు సమంజసమని గ్రామ సర్పంచి సుమ శ్రీహరిరెడ్డి ఆరోపిస్తున్నారు. నర్సింగాపూర్, అనంతపల్లి, ఆశిరెడ్డిపల్లి గ్రామాల ప్రజలు ప్రతిరోజు ఇదే రహదారి గుండా మండల కేంద్రానికి వెళ్తుంటారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఈ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వర్లను ప్రభాతవార్త వివరణ కోరగా ఆశిరెడ్డిపల్లి రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేయడం జరిగిందన్నారు.

## శ్రీ కృష్ణవేణి విద్యార్థులను అభినందించిన డిఈఓ రమేష్

సిరిసిల్ల బ్యూరో, మే 11, ప్రభాతవార్త :



పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభను కనబర్చారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను డిఈఓ రమేష్ అభినందించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సిరిసిల్ల పట్టణంలోని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన 6 మంది విద్యార్థులు 10 జిపిఏ సాధించారు. మొత్తం 53 మంది విద్యార్థుల్లో ఎ బానుజ, జె ప్రణవి, ఎల్ హర్షిత, ఎన్ శ్రీజ, వి మనోజ్, పి సాయిశ్రీలు పది జిపిఏ సాధించారని స్కూల్ ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ఈ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన స్కూల్ ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు రాజి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కోళ్ళమద్దిలో బోరు మోటారు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త :



గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలోని పెద్దమ్మ ఆలయంలో బోరు మోటార్‌ను గ్రామ సర్పంచ్ ఏనుగుల కేశవరావు గురువారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధుల ద్వారా లక్ష అరవై వేలు మంజూరుతో ఆలయంలో బోరు మోటారు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు శాస్త్ర బోయిన లక్ష్మణ్, సురేష్, దేవగౌడ్, దేవరాజుతో పాటు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లికి లగిశెట్టి చేయూత

- పుస్తె, మట్టెలు అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామానికి చెందిన కే.శే. కాసర్ల బాలయ్య కే.శే. అంజవ్వల కూతురు మనస్విని వివాహానికి తన వంతు సాయంగా శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ పుస్తె, మట్టెలు, గాజులు, పట్టుచీర అందించగా, ట్రస్టు చైర్మన్ లగిశెట్టి శ్రీనివాస్ పుస్తె, మట్టెలు, గాజులు, పట్టుచీర అందించగా ట్రస్టు సభ్యులు గురువారం మనస్వినికి అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిటిసి బైరినేని రాము, వధువు బంధువులు వివాహానికి సాయం అందించిన లగిశెట్టి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బైరినేని రాము, ట్రస్టు సభ్యులు పోగుల రాము, గుండెల్లి వేణు, చొప్పదండి అంజన్న, మురళిగౌడ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

తంగళపల్లి, ప్రభాతవార్త :



తంగళపల్లి ట్రాక్టర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవ అధ్యక్షులుగా బొల్లి రామ్మోహన్, అధ్యక్షుడిగా ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఆలకుంట దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా గుంజె అంజి, కోశాధికారిగా గరిపెల్లి వెంకన్న, గౌరవ సలహాదారులుగా ఆసాని సంజీవరెడ్డి, అక్కపెల్లి గంగారెడ్డి, నల్వాల పూర్ణచందర్, వెంకటరమణారెడ్డి, జంగంపల్లి శేఖర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీను, బాలకృష్ణ, రాజు, దేవయ్య, యాదగిరి, సురేష్, ప్రవీణ్, ప్రేమ్‌సాగర్, కురుమయ్య, వెంకటేష్‌లు నియామకమయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ ట్రాక్టర్ యూనియన్ అభివృద్ధికి కృషిచేస్తామని తెలిపారు.




## ఏకలవ్య భవన్ నిర్మాణ పనులకు భూమి పూజ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 12వార్డు చంద్రంపేటలో ఏకలవ్య భవన్ నిర్మాణంకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చీటి నర్సింగ రావు భూమి పూజ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ అన్ని మతాల వర్గాల మనోభావాలను గౌరవిస్తు ప్రభుత్వ పరంగా అయా వర్గాల అభివృద్ధికి కృషి చేస్తు అదర్శవంతమైన లౌకిక రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో పథంలో ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల పురపాలక సంఘం పరిధిలో ప్రజలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించేలా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. చంద్రంపేట వార్డులో ఏకలవ్య యువజన సంఘం నిర్మాణం కోరకు 20లక్షల రుపాయల ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ రాజిరెడ్డి, మీనయ్య, వీరగోని శ్రీనివాస్‌గౌడ్, సతీష్, ఏకలవ్య జిల్లా అధ్యక్షుడు, నాయకులు పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయితి కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పంచాయితి కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి, రెగ్యులర్ చేయాలని జిల్లా అధ్యక్షుడు ప్రవిణ్ డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట పంచాయితి కార్యదర్శుల సమస్యల పరిష్కరంకు చేస్తున్న గురువారం సమ్మె 14 రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రవిణ్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను తప్పు పట్టారు. ప్రభుత్వ తక్షణమే జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించి రెగ్యులర్ చేమాలని అన్నారు. కొంత మంది ఉద్దేశపూర్వకంగానే ఐక్యతను దెబ్బ తీసేందుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొడుతామని అన్నారు. కార్యదర్శులు సంఘం ప్రయోజనాలకు వ్యతిరేకంగా వివరించడంపై ఆగ్రహించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సంఘం రాష్ట్ర, జిల్లా అద్యక్షుడు రాజేశ్వరరావును బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన దీక్షలో పంచాయితి కార్యదర్శులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మంగళగడ్డ హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే హిందూ ఏక్తాయాత్ర కార్యక్రమ పోస్టర్‌ను హిందూ సోదరులు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో బండి సంజయ్ ఆధ్వర్యంలో 14న ఆదివారం సాయంత్రం నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోల కృష్ణ, సొల్ల క్రాంతి, మల్లేశం, మల్లారపు సంతోష్‌రెడ్డి, ఏళ్ళ గిరిధర్‌రెడ్డి, మెంగని మహేందర్, మీస సంజీవ్, బాద నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పోలీసులపై ప్రజలకు నమ్మకం పోతుంది

**- ఎంఐఎం చేతిలో బిఆర్ఎస్ కారు స్టీరింగ్**

**- జగిత్యాలలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందా..!**

**- ఎంతమందిపై కేసులు పెట్టారో పోలీసులు తెలుపాలి**

**- రాష్ట్రంలో పోలీసులకే భద్రత కరువైన వైనం**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణిప్రవీణ్**




**జగిత్యాల,బ్యూరో ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని ప్రభుత్వంపై వొత్తిడి తెస్తూ ప్రజల రక్షకులైన పోలీసులకే చట్టం పనికిరాని చుట్టమైందని ఓ వర్గానికి చెందిన వందలాది మంది వచ్చి ఆందోళనకు దిగితే నిఘా సంస్థలు నిద్రపోయాయా అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు,జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ అన్నారు.గురువారం జగిత్యాలలో డా.శ్రావణి బిజెపి నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడారు.బుధవారం ఒకపూట జగిత్యాల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యేలా ఒక వర్గం పట్టణ నడిమధ్యన ఆందోళన చేపట్టిందన్నారు.ఈ సందర్భంగా ఎంపి,ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ తో పాటు 12 మంది హైకోర్టు న్యాయమూర్తులు బీరప్ప దర్శనానికి వచ్చారన్నారు.వీరందరికీ అసౌకర్యం కలిగించేలా ప్రధానంగా ప్రాణాలను నిలిపే అంబులెన్స్‌ను కూడా డైవర్ట్ చేసేలా ఆ వర్గం ఆందోళన చేసిందన్నారు.వాస్తవానికి గత రెండు రోజుల క్రితం బస్సులో జరిగిన సంఘటనలో ఒకమహిళ తనను టీజింగ్ చేస్తున్నారని చంటి పిల్లతో ఉన్న ఆ మహిళ తన భర్తను కోరితే వచ్చిన వ్యక్తి పోలీసు కావడంతో ఈ సంఘటనకు మతం రంగు పులిమి ఆందోళనకు దిగారన్నారు. వందలాదిమంది వచ్చి పోలీస్ స్టేషన్ ముందే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారని శ్రావణి పేర్కొన్నారు.ఇద్దరు మహిళల మధ్యన జరిగిన అంశంపై విచారణ చేయకుండా వాస్తవాలను వెలికితీయకుండా ఎంఐఎం ఒత్తిడితో ఆ పోలీసు అధికారిపై చర్యలను చేపట్టిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తోందని శ్రావణి ఆరోపించారు.ఎవరికైనా కష్టం వస్తే పోలీస్‌స్టేషన్ మెట్లెక్కుతారని అదే పోలీసు స్టేషన్‌లోని ఓ పోలీసుకే భద్రత లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతల ఉన్నాయా అని భోగ శ్రావణి ప్రశ్నించారు.ఇక ఈ సంఘటనక మతం రంగు పులిమి పోలీస్ అదికారిపై చర్యకు ఆందోళనకు దిగేందుకు నిజామాబాద్,బోధన్,ఆర్మూర్,కోరుట్ల వంటి ప్రాంతాల నుంచి వందలాదిగా ఒక వర్గం ప్రజలు జగిత్యాలకు వచ్చారని వీరి రాకపై నిఘా సంస్థలు ఎందుకు ఆరా తీయలేదని శ్రావణి ప్రశ్నించారు. రాష్ట్రంలో, జగిత్యాలలో నిఘా సంస్థలు కేవలం బిజెపి కార్యక్రమాలపై నిఘా పెట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. శాంతియుతంగా హనుమాన్ చాలీసా పటిస్తా మని అంటే పోలీసులు బిజెపి నాయకులను చెట్టుకో పుట్టకో పోలీసు స్టేషన్లో నిర్భందిస్తారని శ్రావణి చెప్పారు.ఇటీవలే జిల్లా ఎస్పీ ప్రకటించారని జగిత్యాల జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉందని సభలు,సమావేశాలు,జనం గుమికూడడం నిషేదముందన్నారు. బుధవారం రోజున ఓ వర్గానికి చెందిన వందలాది మంది వచ్చి ఆందోళన చేస్తే పోలీస్ యాక్టు ఎక్కడ పోయిందని శ్రావణి ప్రశ్నించారు.అలాగే పోలీసులు ఎంతమందిపై కేసులు పెట్టారో పోలీసులు ప్రకటించాలని శ్రావణి డిమాండ్ చేశారు.గోరక్షక దళాలపై కేసులు పెట్టె పోలీసులు ఎందుకు నిన్న జమకూడిన ఆ వర్గం ప్రజలపై కేసులు పెట్టలేదని ప్రశ్నించారు.బిజెపి పార్టీ అందరి సంక్షేమం కోరుతుందని,ఎవరికి అన్యాయం జరిగినా ముందుంటామని అన్నారు.ఇద్దరు మహిళల మధ్య జరిగిన సంఘటన విచారణ జరగకుండా చర్యలు తీసుకోవడంపై శ్రావణి తప్పుబట్టారు.న్యాయాన్ని చేయడానికి పోలీసులు విచారణ చేసి న్యాయం అందించాలని శ్రావణి కోరారు.ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు చిలకమర్రి మధన్‌మోహన్,వీరబత్తిని బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రెంటం జగదీష్,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మరిపెల్లి సత్యం,సారంగాపూర్ మండల ప్రెసిడెంట్ ఎండబెట్ల వరుణ్‌కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న,బిజెవైఎం జిల్లా ఉపాధ్యాక్షుడు మెరుగు ఉమేష్,బిజెవైఎం జిల్లా కోశాధికారి రంజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో మంత్రి కొప్పుల ప్రత్యేక పూజలు



**వెల్గటూర్,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కప్పారావుపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లి కొలుపులో భాగంగా గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దమ్మ తల్లిని,అదేవిధంగా వెంకటాపూర్ గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హనుమాన్ మాల ధరించిన స్వాములకు భిక్ష వడ్డించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని దేవుళ్లను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి,జెడ్పిటిసి బి.సుధారామస్వామి, సర్పంచ్ దావుల నీల-లక్ష్మన్,ఎంపిటిసి ముగాల రాజేశ్వరి-సత్యం,ఎఎంసి పత్తిపాక వెంకటేష్, వైస్ చైర్మన్ పొడేటి రవి,చల్లురి రామచంద్రంగౌడ్, జూపాక కుమార్,యేలేటి కృష్ణారెడ్డి,కొప్పుల సురేష్,అల్లం దేవమ్మ, కొప్పుల సాగర్, అల్లం శ్రీనివాస్,అల్లం అనిల్,అల్లం శంకరయ్య,మ్యాకల శ్రీనివాస్, అల్లం మల్లేష్,కేతవేని రవి,మ్యాకల సదయ్య,రవి, మోగిలి, గంగయ్య, ఆంజనేయ స్వాములు, ముదిరాజ్ కులసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం పార్టీ కృషితోనే బాధిత యువతి కుటుంబానికి న్యాయం జరిగింది

**- విద్యావంతులు ఇలా చేస్తే సామాన్యుల పరిస్థితి ఏమిటీ..?**

**- నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్**

**జగిత్యాల,బ్యూరో ప్రభాతవార్త :** సమాజంలోని కులం,మతం,లింగ బేధ తేడా లేనటువంటి సమ సమాజ నిర్మాణమే ధ్యేయంగా గంగా జమున తహజీబ్‌కు ప్రతిరూపకంగా అన్ని వర్గాలకు చట్టాన్ని ఒకరికి చుట్టంలా కాకుండా, సరిసమానంగా అందరికీ ఆమోదయోగ్యంగా అందుబాటులో ఉండాల్సినటువంటి పోలీసులు, అధికారులు కొందరు తెలంగాణ రాష్ట్రంలో దారితప్పి వ్యవహరిస్తున్నారని ఒక వర్గాన్ని టార్గెట్ చేసి వారిపై కుట్రపూరితంగా కుయుక్తులు చేయడం సరికాదని, ఇటువంటి వారిని గుర్తించి వారి వ్యవహార శైలిపై,దృష్టి పెట్టాలని, ఇలాంటి అధికారుల తీరుతోనే పోలీస్ శాఖ పరువు ప్రతిష్టలు మంట గలుస్తున్నాయని నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపి బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసి ఆదేశాల మేరకు నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ జగిత్యాలలో పర్యటించి,జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసిన అనంతరం ఎమ్మెల్యే మేరాజ్ విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.గత రెండు రోజుల క్రితం జగిత్యాల జిల్లా కేంద్రంలో ముస్లిం యువతిపై,జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ కుమార్ బస్సును వెంబడించి,బస్సుకు పోలీస్ జీపు అడ్డుగా పెట్టి,దాడిచేసి కొట్టి సెల్‌ఫోన్ పగులగొట్టి లాక్కొని వెళ్లిన తీరు సభ్య సమాజం నివ్వెర పోయిందన్నారు.ఎంఐఎం పార్టీ కృషి వల్లనే బాధిత ముస్లిం యువతి కుటుంబానికి న్యాయం జరిగిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముస్లింలపై ఎక్కడ అరాచకాలు, అన్యాయాలు జరిగిన వాటిని ఎదుర్కొని, ప్రశ్నించి, అండగా నిలిచేది బాధిత కుటుంబాలకు అండగా నిలిచేది ఎంఐఎం పార్టీ అని అన్నారు.బాధిత యువతి కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించాలని ఒకవేళ ఏదైనా యువతి కుటుంబానికి జరిగితే పోలీస్ శాఖదే పూర్తి బాధ్యత అన్నారు.ఓవైపు జగిత్యాల అమానవీయ ఘటనతో అడ్డుకుతుంటే జరిగిన విషయాన్ని తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసి ఆదేశాల మేరకు తాను జగిత్యాల చేరుకొని జిల్లా ఎస్పీతో మాట్లాడడానికి కార్యాలయానికి చేరుకుంటే తాను వస్తున్నానని తెలిసి కూడా జిల్లా ఎస్పీ అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మూడు గంటల పాటు తనను వెయింటింగ్ హాల్లో కూర్చోబెట్టడంపై ఎస్పీపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేతో



జగిత్యాల పోలీసులు ప్రవర్తించే తీరు ఇదేనా అని ప్రశ్నించారు.కావాలని తనను మూడు గంటల పాటు వెయింటింగ్ హాల్లో కూర్చోబెట్టి బయటకు వెళ్లడంపై జగిత్యాల ఎస్పీ వైఖరిపై మల్టీజోన్ ఐజికి రాష్ట్ర శాంతిభద్రత అదనపు డిజికి ఫోన్లో ఎమ్మెల్యే జోఫర్ మేరాజ్ ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు తెలంగాణ హాజ్ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్,నిజామాబాద్ డిప్యూటీ మేయర్ ఇద్రీస్ ఖాన్, మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ,జగిత్యాల ఎంఐఎం అధ్యక్షుడు యునుస్ నదీమ్, కౌన్సిలర్ రజియోద్దీన్,కరీంనగర్ కార్పోరేటర్లు శర్ఫుద్దీన్, ఆతిన, ఆలిబాబా, అజర్ దబీర్,నాయకులు సాబీర్, అఖీల్, సుమేరుద్దీన్, ఆజాద్,బాసిత్ పాల్గొన్నారు.




# రెప్యూటెడ్ జూనియర్ కళాశాలల స్కీం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరంనకు రెప్యూటెడ్ జూనియర్ కళాశాల స్కీం కోసం జూనియర్ కళాశాలల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నాగలేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీం కింద ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి, డిసెబుల్ అండ్ మైనారిటీ విద్యార్థినీ, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు కల్పించేందుకు జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుంచి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనంగ ఆ ఎంపిక చేసేందుకు రెసిడెన్షియల్ వసతి కలిగిన విద్యా బోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి, కంపిటేటీవ్ పరీఓలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణత శాంత కలిగిన రెప్యూటెడ్ జూనియర్ కళాశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క ఇప్పటి వరకు 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్‌తోపాటు ఈపాస్ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తమ కళాశాల యొక్క ఎపిఎస్ఎస్ యూజర్ ఐడి, పాస్ వార్డుతో లాగిన్ అయి తమ కళాశాలను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఈ నెల 15న తెలిపిన వివరాలను నమోదు చేసి, 16న సాయంత్రం 5గంటల లోగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారికి సమర్పించాలని, ఎంపిక కాబడిన కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు కింద ప్రతీ విద్యార్థికి 35వేల రూపాయలు, ప్రతి విద్యార్థి పాకెట్ మనీ కింద 3వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

# జిజ్ఞాసలో మొదటి బహుమతి




**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త** కళాశాల విద్యా కమీషనర్ ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుండి 3వ తేదీ వరక నిర్వహించిన రాష్ట్ర స్థాయి జిజ్ఞాస స్టూడెంట్ సట్డీ ప్రాజెక్టు ప్రజెంటేషన్‌లో భాగంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగంలో అధిపతి డాక్టర్ ఎం.ప్రశాంతి సూపర్‌వైజర్/ మెంటార్‌గా వ్యవహరించిన స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ మేకింగ్ ఆఫ్ ఎకో ఫ్రెండ్లీ దూప్ స్టిక్స్ ఫ్రమ్ ఆఫర్డ్ ఫ్లవర్స్ కలెక్టెడ్ ఫ్రమ్ టెంపుల్స్ ఇన్ కరీంనగర్‌కు రాష్ట్ర స్థాయి ప్రథమ బహుమతి రసాయన శాస్త్ర విభాగంలో లభించింది. దీని క్రింద విద్యార్థులు రూ.25వేలు క్యాష్ ప్రైజ్‌గా మెంటార్‌కు రూ.5వేలు క్యాష్ ప్రైజ్‌గా అందజేబడింది. ఈనెల 16వ తేదీన హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంలో విజేతులకు బహుమతి ప్రధానం చేయబడుతుంది. ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థులు పి.శ్రియ(బీజెడ్‌సీ తృతీయ), తేస్నిమా, అయేషా(మైక్రోబయాలజి తృతీయ), ఎస్.సౌమ్య (బీసీఎస్ తృతీయ) పి.మాధురి(బీసీఎన్ ప్రథమ), కె.హర్షిత(బీజెడ్‌సి ప్రథమ). ఈ సందర్భంగా విద్యార్థులను, మెంటార్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శ్రీలక్ష్మి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మట్టా సంపత్‌కుమార్‌రెడ్డి, జి.శ్రీధర్‌రావు, డాక్టర్ బి.రజనీదేవి, డాక్టర్ జి.శ్రీనివాస్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డిఎస్.చక్రవర్తి, కళాశాల అధ్యాపక సిబ్బంది అభినందించారు. ఎకో ఫ్రెండ్లీ దూప్ స్టిక్స్‌ను తయారు చేసి ప్రదర్శించినందుకు కళాశాల ప్రిన్సిపాల్, ప్రాజెక్ట్ మెంటార్‌ను, విద్యార్థినిలను అభినందిస్తూ శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతిన ప్రొఫెసర్ సంకశాల మల్లేష్, కళాశాల ప్రిన్సిపాల్‌కు సందేశం పంపించారు.

# విజయదుందుభి మ్రోగించిన స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** బుధవారం విడుదల చేసినటువంటి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో స్థానిక కట్ట రాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు గ్రేడ్ మార్కులతో విజయదుందుభి మోగించారు. మొత్తంగా 27 మంది విద్యార్థులకు 27 మంది ఉత్తీర్ణులవగా, 12 మంది గ్రేడ్ మార్కులను సాధించారు. ఇందులో ఏ.దుర్గాభవాని 10, పీ.శరత్చంద్ర 9.8, పి.శ్రీవిద్య, జి.ప్రీత, జే.సాయిరాం 9.7 జీపీఏతో మరో ముగ్గురు విద్యార్థులు 9.5 జీపీఏతో మరో ఇద్దరు విద్యార్థులు 9.3 జీపీఏతో మరో ఇద్దరు విద్యార్థులు 9.0 జీపీఏతతో విజయకేతనం ఎగురవేశారని, 100% ఉత్తీర్ణత సాధించామని పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్ తెలిపారు. సబ్జెక్టుల వారిగా చూసినట్లయితే తెలుగులో 12 మంది, హిందీలో 12 మంది, ఇంగ్లీషులో 12 మంది, మ్యాథ్స్‌లో 12 మంది, సైన్స్‌లో 10 మంది, సోషల్‌లో 10 మంది 10 జీపీఏలు సాధించారని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్ పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఇంతటి విజయానికి సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందముకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆదర్శ ప్రాయుడు.... ప్రభుత్వ ఉపాధ్యాయుడు

- విద్యార్థి దత్తత పేరుతో పేద విద్యార్థులకు అండ
- సుమారు 2500 మంది పేద విద్యార్థులకు 15 లక్షల సామాగ్రి పంపిణీ





**ధర్మపురి, ప్రభాతవార్త :** ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా.. తనవంతు బాధ్యతగా విధులు నిర్వహిస్తూనే పేదరికం కారణంతో విద్యార్థులు చదువు మానేయకూడదనే తపనతో తమ మిత్రబృందం, దాతల సహకారంతో విద్యార్థి దత్తత పేరుతో నిరుపేద విద్యార్థులకు విద్యాపరంగా సహకారమందిస్తూ ఎంతోమంది ఉపాధ్యాయులతో పాటు యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు ధర్మపురికి చెందిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు. వివరాలు ఇలా ఉన్నాయి.... ధర్మపురికి చెందిన గొల్లపల్లి గణేష్ స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా గత తొమ్మిది సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్నాడు. తాను బోధించే పాఠశాలలో ఎక్కువ మంది నిరుపేద విద్యార్థులే ఉండగా ప్రభుత్వం నుండి పాఠ్య పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నప్పటికీ నోట్ బుక్‌లు, పెన్నులు, ఇతర సామాగ్రి కొనలేని స్థితిలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉండడంతో సదరు పేద విద్యార్థులకు ఏదైనా కొంతసాయం చేయాలని కొన్నేళ్ల క్రితం సంకల్పించాడు. గణేష్ 2015 సంవత్సరంలో తన మిత్రబృందంతో కలిసి "విద్యార్థి దత్తత" కార్యక్రమాన్ని ప్రారంభించి ఒక్కొక్క పేద విద్యార్థికి నోట్ పుస్తకాలు, బ్యాగులు, కంపాస్, డిక్షనరీ, ప్యాడ్ ఇతర సామాగ్రితో కలిపి ఒక ఎడ్యుకేషన్ కిట్‌ను రూపొందించి విద్యార్థులకు పంపిణీ చేయాలని తమ మిత్రబృందంతో చర్చించారు. అందుకు తన మిత్రులందరూ అంగీకరించడంతో మొదటగా కొందరు విద్యార్థులకు సహకారం అందించడంతో తమ మిత్రబృందంతో పాటు మరికొందరు ఎన్నారైలు, సామాజిక మాధ్యమ మిత్రులు స్పందిస్తూ గణేష్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తున్నారు. గత 8 సంవత్సరాల నుండి సుమారు 2500 మంది పేద విద్యార్థులకు గాను రూ.15 లక్షల విలువ చేసే ఎడ్యుకేషన్ కిట్‌లను పంపిణీ చేశారు. గణేష్ వేసవి సెలవులు ప్రారంభం కాగానే పేద విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీ కోసం దాతలు సహకరించాలని సామాజిక మాధ్యమంలో పోస్టు చేస్తాడు. ప్రతీ సంవత్సరం గణేష్ చేసిన పోస్టులకు దాతలు స్పందిస్తూ సహకారం అందిస్తూ ఉంటారు. దాతలు అందించిన విరాళాలతో తన మిత్రబృందం సభ్యులతో కలిసి స్వయంగా హైదరాబాదులోని షాపులకు వెళ్లి ఎడ్యుకేషన్ కిట్లకు సంబంధించిన సామాగ్రిని కొనుగోలు చేస్తారు. విద్యాసంవత్సరం ప్రారంభం కాగానే ధర్మపురితో పాటు చుట్టుపక్కల మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను ఎంపికచేసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా వాటిని పంపిణీ చేస్తారు. ఇదిలా ఉండగా పేద విద్యార్థులు ఉన్నత విద్య చదవాలనుకునేవారు చదవలేని స్థితిలో ఉన్నవారికి వారి చదువుకు సరిపడే ఖర్చులను దాతల ద్వారా సాయం చేయిస్తుంటారు. ధర్మపురికి చెందిన నిరుపేద విద్యార్థులు సౌమ్య, అర్చనలు ఎంసెట్ ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించగా హాస్టల్ ఫీజు చెల్లించడానికి డబ్బులు లేకపోవడంతో ఒక దశలో చదువు మానేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారి పరిస్థితి తెలుసుకున్న గణేష్ తమ ఎన్నారై మిత్రుల దృష్టికి తీసుకురాగా సదరు పేద విద్యార్థులను బీటెక్ చదువు పూర్తయ్యేంత వరకు ఖర్చులు తామే భరిస్తామని దాతలు హామీ ఇచ్చి వారిరువురిని చదివిస్తున్నారు. అలాగే మరో విద్యార్థిని బీఎడ్ చదువు కోసం, మరో విద్యార్థి పాలిటెక్నిక్ కోసం సహకారం అందించగా, ధర్మపురికి చెందిన ప్రత్యూష అనే అమ్మాయికి ట్రిపుల్ ఐటీ చదవడానికి సహకారం అందించారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన అన్నా చెల్లెళ్లకు ఉన్నత చదువు చదవడం కోసం సుమారు లక్ష రూపాయల సాయం అందించారు. పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్ల రూపంలో దాతల ద్వారా సహకారం అందిస్తూనే మరోవైపు పేదరికం కారణంతో ఉన్నత చదువులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఉన్నత విద్య కోర్సు పూర్తయ్యేంత వరకు సహకారం అందిస్తున్నారు. రాబోయే విద్యాసంవత్సరం కోసం గణేష్ ప్రస్తుతం విరాళాలు సేకరించే ప్రయత్నంలో ఉండగా సుమారు వందలాది మంది విద్యార్థులకు ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీకి దాతలు సహకారం అందించారు. జూన్ మాసంలో వాటిని పంపిణీ చేయనున్నట్లు గణేష్ తెలిపారు. చాలామంది ఉపాధ్యాయులు తమ వృత్తి విధులు నిర్వర్తిస్తుండగా గణేష్ మాత్రం తన వృత్తితో పాటు పేద విద్యార్థులకు సాయం చేస్తుండడంతో ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

### దాతల సాయంతోనే పేద విద్యార్థులకు చేయూత

**గొల్లపెల్లి గణేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు**



చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశ్యంతో పేద విద్యార్థులకు సాయం చేయాలనే ఆలోచన రావడం, అందుకు దాతల సహకరించడంతో పేద విద్యార్థులకు సాయం చేయడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు చాలామంది నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో నోట్ పుస్తకాలు కొనలేని స్థితిలో ఉన్నారు. తమవంతు బాధ్యతగా ఏదో కొంత చేయాలనే ఉద్దేశ్యంతో విద్యార్థి దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించాం. తమ మిత్రబృందం తోడ్పాటు, దాతల విరాళాలతో కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాం. మరింత మంది దాతలు ముందుకు వస్తే నిరుపేద విద్యార్థుల చదువు కోసం వివిధ రూపాల్లో చేయూతనందించే అవకాశం ఉంటుంది.

# భయం గుప్పిట్లో భట్టుపల్లి గ్రామస్థులు

- సైకో సదయ్య చేష్టలతో అట్టుడికిన భట్టుపల్లి
- గ్రామస్థుల తిరుగుబాటును ఊహించని పోలీసులు

**మంథని - ప్రభావార్త:** నిన్నవరకు ప్రశాంతంగా ఉన్న మంథని మండలం భట్టుపల్లి గ్రామం ఒక్కసారిగా ఉద్రిక్త వాతవర్ణంలోకి వెళ్లిపోయింది. ఈ గ్రామంలోని ప్రజలు భయం గుప్పిట్లో బిక్కు బిక్కు మంటున్నారు. గ్రామానికి చెందిన గుండ సదయ్య అనే వ్యక్తి గత కొంత కాలంగా మానసిక స్థితి సక్రమంగా లేకపోవటంతో గ్రామంలో సైకోలాగా వ్యవహరిస్తున్నాడు. ఎవరైన అతనికి వ్యతిరేకంగా మాట్లాడితే వారిపైన దాడులు చేస్తున్నాడు. అదేవిధంగా రాత్రి సమయంలో గ్రామస్తులు సైకో సదయ్యకు భయపడి ఇంట్లోనుండి బయటకు వెళ్లటానికి భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సైకో సదయ్య గురువారం ఉదయం గ్రామంలోని బెల్టుషాపుకు వెళ్లి మద్యం ఇవ్వాలని అడుగగా షాపు యజమాని ఉద్దెర ఇవ్వటానికి అంగీకరించకపోవటంతో ఒక్కసారిగా సైకోలా మారి ఇంటికివెళ్లి గొడ్డలి తెచ్చి తలపైన కొట్టడంతో అతను తీవ్ర రక్తస్రావంతో పడిపోయాడు. వెంటనే ఇంటికి వెళ్లి నిద్రిస్తున్న 10సంవత్సరా కూతురు రజితపైన విచక్షణరాహిత్యం గొడ్డలితో నరికి చంపాడు. ఈ సంఘటనతో గ్రామస్తులు కోపోద్రిక్తులైన సదయ్యను అక్కడే చంపేయాలని నిర్ణయించుకున్నారు. కాగా సదయ్యవారిపైన గడ్డపారతో దాడి చేయటానికి ప్రయత్నించాడు. ఇంతలోనే





పోలీసులు రంగ ప్రవేశం చేసి సదయ్యను అదుపులోకి తీసుకుని పోలీసువాహనంలో కూర్చోబెట్టారు. గ్రామస్థులందరు ఏకమైన పోలీసు వాహనాన్ని అడ్డుకుని సైకోను తమకు అప్పగించాలని గోడవ చేయటంతో పాటు ఒక దశలో పోలీసులపైన కారంపోడి కొట్టి దాడిచేశారు. పోలీసు వాహనంలో ఉన్న సదయ్యను చంపేయాలని అతనిపైన వాహనంపైన పెద్దపెద్ద బండరాయిలు వేయటంతో వాహనం అద్దాలు పగిలిపోయాయి. కాగా గ్రామస్తులు పోలీసులపైన ఎదురుదాడి చేస్తారని ఊహించలేకపోయారు. సైకో సదయ్యను పోలీసులు తీసుకుపోయి జైల్లో పెట్టినా మళ్లీ అతను వచ్చి గ్రామంలోని ప్రజలను చంపే అవకాశం ఉందని అందుచేత సదయ్యను చంపేయాలని లేదా తమకు అప్పగించాలని వారు డిమాండ్ చేస్తూ దాదాపు నాలుగు గంటల పాటు పోలీసు వాహనానికి అడ్డుతగిలారు. ఇదిలా ఉండగా భట్టుపల్లి గ్రామంలో ఒకే రోజు రెండు సంఘటనలు సైకో సదయ్య ద్వార జరుగటంతో గ్రామస్థులు భయపడుతున్నారు. బెల్టుషాపు యజమాని శ్రీనివాస్ ప్రాణాపాయ స్థితిలో కరీంనగర్‌లో చికిత్స పొందుతుండగా చిన్నారి రజిత దారుణంగా చంపివేయబడటంతో గ్రామస్థులు భయం గుప్పిట్లో బిక్కు బిక్కు మంటున్నారు. గతంలో బార్యను మరణానికి సదయ్యే కారణమని గ్రామస్థులు తెలిపారు. ఎప్పుడేం జరుగుతుందోనని భయపడుతున్నారు. ఈ సంఘటనలో పోలీసులు చాలా చాకచక్యంగా వ్యవహారించటంతో పెద్ద ప్రమాదం తప్పింది. కాగా గ్రామంలో పోలీసులు ప్రజలను చైతన్య పరిచే విధంగా ఏమైన కార్యక్రమాలు చేపట్టాలని పలువురు పేర్కొన్నారు.

# నిర్ధేశిత లక్ష్యాల కోసం యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి

- ఆర్జీ3 జిఎం వెంకటేశ్వర్‌రావు




**రామగిరి - ప్రభావార్త:** సింగరేణి కార్మికులు వారికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించుకోవాలంటే యంత్రాల పనితీరును మెరుగు పరుచుకోవాలని యంత్రాల పనిగంటలను ఇంకాపెంచుకోవాలని ఆర్జీ3 జిఎం వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంలో భారీ యంత్రాల ద్వార సాధించిన ఉత్పత్తి లక్షా ్యలు ఈ ఆర్థిక సంవత్సరం సాధించాల్సిన లక్ష్యాలు ఉత్పత్తి, ఉత్పాదక ఖర్చు తగ్గించటం యంత్రాల వినియోగంపైన ఆయన వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి నిరే ్దశించిన లక్షా ్యలను రక్షణతో సాధించుకోవాలన్నారు. యంత్రాలను సుమారు 18గంటలు నడిచేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా భారీ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. రక్షణ విషయంలో ఏమాత్రం అశ్రద్ద చేయవద్దన్నారు. ఉత్పత్తి వ్యయాలను తగ్గించేవిధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ పి. ఎలిషా, ఫైనన్సు ఏజిఎం శ్రీనివాసులు, ప్రాజెక్టు అధికారులు రాధాకృష్ణ, నరేందర్, ఏరియా రక్షణ అధికారి సిహెచ్ వెంకటరమణ, ప్రాజెక్టు ఇంజనీర్లు ఆర్ శ్రీనివాస్, నాగరాజు. డిజిం ఐఈడి చంద్రశేఖర్, మేనేజర్ ఉదయ్ హరిజన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రొవిజనల్ మెరిట్ జాబితా ప్రదర్శన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా పరిధిలో డిఇఐసిలో ఖాళీగా ఉన్న 12 పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను ఈ నెల 12న ఉదయం 11గంటలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నోటీస్ బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కె.ప్రమోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా వెబ్‌సైట్‌లో కూడా ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే తగిన ఆధారాలతో ఈ నెల 18న ఉదయం 5గంటల లోపు అభ్యంతరాలను సమర్పించాలని, తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలుండవని తెలిపారు.

# అల్ఫోర్స్‌లో 3 రోజులపాటు ఘనంగా సుందరకాండ హనుమన్ మహాయజ్ఞం

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శ్రీ ఆంజనేయుని అరాధన వలన చాలా శుభఫలాలు సిద్దిస్తాయని, సకల విజయాలకు నాంది అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, ప్రముఖ వేదపండితులు శ్రీమాన్ వేదాంతచార్యులుతో కలిసి స్థానిక అల్ఫోర్స్ బాలుర ఎసి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోక కళ్యాణార్థమె హానుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 12, 13, 14 తేదీలలో ప్రాంగణంలో గల శ్రీ బాలహనుమాన్ దేవాలయ ఆవరణలో వేద బ్రహ్మణుల సమక్షంలో సంపూర్ణ శ్రీ మద్రామయణ పారాయణ సహిత సుందరకాండ హనుమన్ మహాయజ్ఞం కార్యక్రమాన్ని చాలా వైభవంగా నిర్వహించబడునని తెలిపారు. మూడు రోజుల పాటు విశేష పూజలు నిర్వహించబడునని తెలుపుతూ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పారాయణం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు పారాయణం జరుగుతుందని తెలిపారు. సుమారు 25 మంది రుత్వికులచే చాలా ఘనంగా ప్రథమంగా కరీంనగర్ జిల్లాలో నిర్వహించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని తెలుపుతూ ప్రజలందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అదేవిధంగా పారాయణం అనంతరం దీక్షాపరులకు ప్రత్యేక బిక్ష గలదని, భక్తులకు మహాప్రసాదం కల్పించబడునని తెలిపారు. చివరి రోజున కన్నులపండువగా పూర్ణహుంతిని నిర్వహించి రుత్వికులచే ఆశీస్సులు అందించబడునని, వారికి ఘన సత్కారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో రుత్వికులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతికి అంకురార్పణ

మల్యాల, ప్రభాత వార్త:
ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా గురువారం సాయంత్రం యాగశాల శుద్ధి, పుణ్యాహవచనం, అంకురార్పణ, అఖండ దీప స్థాపన కార్యక్రమాలతో జయంతికి అంకురార్పణ చేశారు. ప్రతి ఏటా కొండగట్టులో రెండుసార్లు స్వామివారికి పుట్టిన రోజు జయంతి కార్యక్రమాలను నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ, మొదట చిన్న హనుమాన్ జయంతి నిర్వహించిన 41 రోజులకు వైశాఖ దశమి పూర్వభద్ర నక్షత్రం నా శ్రీ స్వామివారికి హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా లక్షలాది మంది భక్తులు స్వామివారి దీక్షలు స్వీకరించి జయంతి సందర్భంగా మాల విరమణ చేసుకుంటారు. ఈనెల 12 నుండి 14 వరకు జయంతి ఉత్సవాలు ఉండగా 14న ఆదివారం త్రయాహిక ఉత్సవ మహ వైభవంగా నిర్వహించడం వైశాఖ బహుళ దశమి రోజు శ్రీ స్వామివారి జయంతి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నుండి కూడా దీక్షస్వాములు కొండగట్టుకు వచ్చి తమ మాల విరమణ చేసుకుంటారు. ఇదిలా ఉండగా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రోజు ఉదయం 9 గంటలకు స్వస్తివచనం, రక్షాబంధనం, రుత్విక్ వరణం, ఆరని మధనం, దేవత ఆహ్వానం, యాగశాల ప్రవేశం, స్థాపిత దేవతారాధన, అగ్ని ప్రతిష్ఠ, హవనం, శ్రీ స్వామివారికి అభిషేకాలు, సహస్ర నామార్చన, పారాయణం, స్థాపిత దేవతారాధన, హోమం, సుందరకాండ, పారాయణం, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన, బల్లి హరణం, మహా నివేదన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, 13న శనివారం పంచామృత అభిషేకాలు, సహస్రనామార్చన, మహా నివేదన, మంత్రపుష్పం, సాయంత్రం ఐదు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం, అమ్మవారికి కుంకుమార్చాన, సహస్రనామ పుష్పాలతో పారాయణాలు, 14న ఆదివారం శ్రీ స్వామివారి జయంతి సందర్భంగా ఉదయం 3 గంటలకు తిరుమల 6 గంటలకు ద్రావిడ ప్రభంజన పారాయణం, విషశభిషేకం, తులసి అర్చన, పట్టు వస్త్రాలు అలంకరణ, సహస్ర నాగవల్లి, అర్చన హోమం, మహా పుర్ణాహుతి, తిరుమం జనమ్, ఊయల సేవ, మంత్రపుష్పం, మహా నివేదన, సాయంత్రం ఆరాధన, సహస్ర సామూహిక విష్ణు



పారాయణం, అమ్మవారికి కుంకుమార్చాన, ఒడిబియ్యం, దీపాలంకరణ, గరుడ వాహన సేవ, కంకణాధారణ, మంత్రపుష్పం, మహదా శీర్వాదం, సాముహిక భజన కీర్తనలు, ప్రసాద వినియోగంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## కంటావెలుగును సద్వినియోగం చేసుకోవాలి-సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ



మానకొండూర్, ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెల్ది గ్రామసర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ అన్నారు. గురువారం మండలంలోని వెల్ది గ్రామంలో కంటివెలుగు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా గ్రామసర్పంచ్ రుద్రవరం లక్ష్మీసాయికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామంలో ప్రతి ఒక్కరు కంటిచూపు పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈనెల 25వరకు గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. పల్లెల్లోని ప్రజల కంటిచూపు సమస్యల పరిషారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అనంతరం కంటి అద్దాలను సర్పంచ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బియాబాని, వార్డు సభ్యులు బాబురావు, రవీందర్, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## వారసంత బహిరంగ వేలం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని శుక్రవారం నిర్వహించే కూరగాయల వారసంతకు బహిరంగ వేలం నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి గాను బహిరంగ వేలం నిర్వహించగా టేకు మల్లేశం, తాళ్లపల్లి రవి, ఎలిగేటి రాజేశం, నూనె చంద్రయ్యలు టెండర్ దరఖాస్తులు సమర్పించినారు. వీరి సమక్షంలో మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్ వేలం పాటను నిర్వహించారు. ప్రభుత్వ అప్‌సెట్ దర లక్ష యాభై వేలు రూపాయలు కాగా లక్ష ఎనభై రెండువేల రూపాయలకు టేకు మల్లేశం పాటపాడి కూరగాయల వారసంతను కైవసం చేసుకున్నాడు. ఈ కార్యక్రమంలో మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, జూనియర్ సహాయకులు పి. రవీందర్, కె. శ్రీదర్ రెడ్డి, ఎన్నం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



జమ్మికుంట, ప్రభాత వార్త:
జమ్మికుంట పట్టణంలో సంజీవ హనుమాన్ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ పరిధిలోని గణేష్ నగర్ సంజీవ ఆంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో బాలాంజనేయ స్వామి హనుమాండ్లపల్లి దేవస్థానం నుండి హనుమాన్ భారీ శోభయాత్రను స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. శోభాయాత్రలో వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, కౌన్సిలర్లు సాయిని రమ, పొనగంటి మల్లయ్య, పిట్టల శ్వేత రమేష్, పాతకాల రమేష్, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ఆకుల రాజేందర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు గుండా తిరుపతయ్య, సందరి సారంగపాణి, మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు పూదరి శివ, పొంతాటి రవీందర్, కూన మల్లేష్, అనిల్, మహేష్, వేణు, అనేక మంది హనుమాన్ స్వాములు, మహిళ భక్తులు పాల్గొని అర్ధరాత్రి వరకు శోభాయాత్ర వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, సాయిని రవి మాట్లాడుతూ..... ప్రజల్లో రోజు రోజుకు భక్తి పెరుగుతూ సమాజంలో హిందూ ధర్మం కోసం ప్రజలు నడుము బిగించారని, మన ధర్మాన్ని మనం కాపాడుకోవాలంటే హిందువులంతా సంఘటితం కావాలని, పురాతన ఆలయాల అభివృద్ధి చెందాలని అన్నారు.

## గంగాధర నూతన ఎంపిడిఒగా రాజీవ్ మల్హోత్ర

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలం మండల అభివృద్ధి అధికారిగా రాజీవ్ మల్హోత్ర నియామకం కావడంతో గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గురువారం మార్యదపూర్వకంగా కలిశారు. గ్రామాల ప్రజా ప్రతినిధులకు మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామాల ప్రజా ప్రతి నిధులకు అందుబాటులో ఉండాలని కోరారు. కాగా ఇదివరకు పనిచేసిన బాస్కర్‌రావు వేరే చోటికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## వీవోఏల నిరసనకు మద్దతు తెలిపిన బిజెపి నాయకులు



వేములవాడ, ప్రభాతవార్త :
తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం వీవోఏలు చేపట్టిన శాంతియుత నిరసనకు బిజెపి రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో గురువారం తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోఏలను వెటనే సెర్ప్ ఉద్యోగులుగా వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. వీవోఏలకు ఆరోగ్య భద్రత కల్పించాలని, వారి జీతభత్యాన్ని పెంచాలని, గ్రామాల్లో వీవోఏల శ్రమ ఎంతో ముఖ్యమైనదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో మహిళలను చూడకుండా 3 వేల జీతంతో వాళ్లతో వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని బిజెపి పక్షాన డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో పాటు వీవోలను చిత్రహింసలు పెడుతూ రోడ్లపైకి తీసుకొచ్చారని, రాష్ట్ర ప్రభుత్వం నీళ్ల నియామకాలు పేరుమీద తెలంగాణ ప్రభుత్వం ఏర్పరిచి రాష్ట్ర ముఖ్యమంత్రి కుటుంబాన్ని కోటానుకోట్లకు సంపాదిస్తూ తెలంగాణ ప్రభుత్వాన్ని అప్పుల గుదిబండగా మార్చారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంగిరెడ్డి లక్ష్మి, సుమలత, రాజేశ్వరి, ఇటిక్యాల రమేష్, రూరల్ బిజెపి నాయకులు , కిసాన్ మోర్చా అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గుడిసె రమేష్, బూత్ అధ్యక్షులు గంగుల ప్రసాద్, కిషన్‌రెడ్డి, లింగంపల్లి కుంటయ్య, ఎగుర్ల రాజు పాల్గొన్నారు.

## బాల్య వివాహం చేస్తే కఠిన చర్యలు-మానకొండూర్ తహసీల్దార్ లక్ష్మారెడ్డి



మానకొండూర్, ప్రభాతవార్త :
బాల్య వివాహం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని మానకొండూర్ తాహసీల్దార్ లక్ష్మారెడ్డి తల్లిదండ్రులకు సూచించారు. గురువారం మండలంలోని పచ్చునూర్ గ్రామంలో బాల్య వివాహం చేయడానికి నిశ్చయించుకున్నారని గ్రామస్తుల సమాచారం మేరకు మండల తహసీల్దార్ లక్ష్మారెడ్డి, ఐసిడిఎస్, చైల్డ్ హెల్ప్‌లైన్, పోలీస్ శాఖ అధికారులు తల్లిదండ్రుల ఇంటి వద్దకు వెళ్లి బాల్య వివాహంపై అవగాహన కల్పించి వివాహాన్ని నిలిపి వేసినట్లు తెలిపారు. ఈనెల 14న వివాహం చేసేందుకు ముహూర్తం కూడా పెట్టుకున్నారు. అమ్మాయిలకు 18సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్‌డిసిపిఓ శాంత, నరేష్, ఎస్సై తిరుపతి, ఆర్ఐ సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మీ, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

## వావిలాలలో హనుమాన్ స్వాముల మహా అన్నదానం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో గురువారం హనుమాన్ భక్తులు మహా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హనుమాన్ స్వామివారి బిక్షలో పాల్గొన్న మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.... వావిలాల గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని మనసారా వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

**- పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

**- కాంగ్రెస్‌లో పలువురి చేరిక**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ఎన్టీపీసీలోని ఒక ప్రైవేట్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి.రషీద్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమానికి ఎన్టీపీసీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.ఆసిఫ్ పాషా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు అనుబంధ రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ సభ్యులు, డ్రైవర్లు, క్లీనర్లు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రనక, పగలనక ప్రాణాలను సైతం లెక్క చేయకుండా వందల, వేల కిలోమీటర్లు అనేక ప్రాంతాలు తిరుగుతూ విధులు నిర్వహించి డ్రైవర్లు, క్లీనర్లు ఎదుర్కొనే అనేక సమస్యలు తనకు తెలుసునని, సమస్యల సాధన కోసం గత 30 సంవత్సరాలుగా పని చేస్తున్న తాను రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా పని చేస్తానని, మీ అందరి ఆశీర్వాదంతో, సహకారంతో ఈ నియోజక వర్గం నుంచి చట్ట సభల్లో అడుగు పెట్టే అవకాశం మరెంతో దేఊరంలో లేదని, ఆశయ సాధన కోసం మీరంతా కూడా పని చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో ఎండ.ఇసలీం, పీనాస్, రమణ, డేవిడ్, మృత్యుంజ, మోసిన్, అఖిల్, సుమారు 100 మంది డ్రైవర్లు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు పెండ్యాల మహేష్, మరీదు మురళీక్రిష ్ణ గౌడ్, ముచ్చకుర్తి రమేష్, యుగేంధర్, మహమ్మద్ గౌస్, ఉప్పుల సురేష్, ఇందారపు సాయి, సుదామల్ల జయక్రిష్ణ, మనీ, ఈదునూరి నావి నర్సయ్య తదితరులున్నారు.

# పలు వివాహాలకు ఆర్థిక సహాయం అందించిన బొద్దుల

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన గాజుల రమేష్ కూతురు పూజిత వివాహానికి, ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన నాగుల మల్యాల శంకరయ్య కూతురు హేమలత వివాహానికి ఆర్థిక సహాయం అందించాలని స్థానిక కెసిఆర్ సేవా దళం నాయకులు కెసిఆర్ సేవా దళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్య క్షులు, జూలపల్లి మండలం జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌ను కోరగా, వెంటనే స్పందించి కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండె వెంకటేశ్వర్లు, సేవా దళం నాయకుల ద్వారా సహాయాన్ని గురువారం అందజేశారు. అడుగగానే స్పందించి సహాయం అందించిన జడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కెసిఆర్ సేవా దళం యూత్ ప్రధాన కార్యదర్శి బొద్దుల సాయి నాథ్, కెసిఆర్ సేవా దళం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు షేక్ షకీల్, మహ్మద్ రఫీ, జిల్లా నాయకులు జెట్టి సతీష్, దండె రఘు, బింగి రాజు, అమరగాని శ్రీనివాస్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భిక్షాటన చేసి... రహదారికి మరమ్మతులు

చందుర్తి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి ఇందిరాచౌక్ వరకు ప్రధాన రహదారికి డివైడర్ ఏర్పాటు చేయగా రోడ్డుకు ఇరువైపులా పూర్తిగా దెబ్బతిన్న రోడ్డును గురువారం స్థానిక కాంగ్రెస్ నాయకులు భిక్షాటన చేసి గుంతలను మొరంతో పూడ్చారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు దత్తత తీసుకున్న గ్రామాన్ని గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి చేయకుండా కేవలం ఊకదంపుడు ఉపన్యాసాలతో రుద్రంగి మండల ప్రజలను మోసం చేస్తున్నారని డిసిసి కార్యదర్శి చెలుకల తిరుపతి అన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం నిర్మించినటువంటి డివైడర్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా కేవలం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యేకు కనువిప్పు కలిగి ఈ ఎన్నికల నేపథ్యంలోనైనా



రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సామ మోహన్‌రెడ్డి, మండల కాంగ్రెస్‌శాఖ అధ్యక్షులు తర్రె మనోహర్, కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, తర్రె లింగం, కటూనకరి దాసు, పరంధాములు, అభిలాష్, మనోజ్, పల్లి గంగాధర్, గండి నారాయణ, యాదగిరి, మధు, అక్కనపల్లి శ్రీనివాస్, పుట్టుకపు మహిపాల్‌రెడ్డి, దువ్వాక గంగాధర్, ఆకుల గగన్, దిలీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ సెంటర్లు పరిశుభ్రత పాటించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మున్సిపల్ పరిధిలోని చికెన్ సెంటర్లను నిర్వహకులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్ అన్నారు. పట్టణంలోని పలు చికెన్ సెంటర్‌లను మున్సిపల్ కమీషనర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పుసాల రోడ్డులోని గౌస్ చికెన్ సెంటర్ వద్ద నిలువ ఉంచి చికెన్ వ్యర్థాలను వెంటనే తొలగించాలని, దుర్గంధం రాకుండా షాప్ యాజమానులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇష్టానుసారంగా వ్యర్థాలను రోడ్లపై పారవేయడం చేస్తే జరిమానాలు విధిస్తామని అన్నారు. గౌస్ చికెణ్ సెంటర్ వద్ద తీవ్రమైన దుర్గంధం వెదజల్లడం అధిక మొత్తంలోవ్యర్థాలు నిలువ ఉంచినందుకు షాప్‌ను సీజ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది శ్రావణ్ తదితరులున్నారు.

# వేల్పుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లాకు చెందిన ఎన్ఐఆర్ దంపతులు వేల్పుల వీణా శ్రీకుమార్ కుమార్తె శ్రీధృతి ఏడవ జన్మదినం సందర్భంగా స్ఫూర్తి మానసిక వికలాంగులకు వేల్పుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిత్యవసర సరుకులు, బియ్యం, పప్పు, నూనె, రవ్వ, అటుకులు తదితర సామాగ్రి అందించారు. ఫౌండేషన్ సభ్యులు వేల్పుల రమేష్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వేల్పుల రమేష్, రాజు, మేకల సతీష్, పడాల శ్రీను, అభినవ్ తదితరులున్నారు.




# శ్రీనిక పిల్లల ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి పట్టణంలో ఉన్న శ్రీనిక పిల్లల ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించామని పెద్దపల్లి స్టేషన అగ్ని మాపక అధికారి దేవనంది శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం పెద్దపల్లిలోని కమాన్ రోడ్డు వద్ద ఉన్న శ్రీనిక పిల్లల ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాల నియంత్రణకు ఏర్పాటు చేసిన జాగ్రత్తలను పరిశీలించి, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన పరికరాలు, నిబంధనల మేరకు అందుబాటులో ఉంచుకోవాలని, అగ్ని ప్రమాదాల నేపథ్యంలో వాటిని వినియోగించాల్సిన తీరుపై సిబ్బందికి అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి స్టేషన్ అదనపు ప్రధాన అగ్ని మాపకుడు ఎండి.సిరాజోద్దీన్, వాహన చోధకుడు జి.శ్రీనివాస్, అగ్నిమాపకులు బి.శ్రావణ్ కుమార్, పి.నరేందర్, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ I ఏరియాను సందర్శించిన చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ అధికారి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాను చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ అధికారి బి.హనుమంత రావు గురువారం సందర్శించారు. ముందుగా మేడిపల్లి ఓపెన్ కాస్ట్‌ను పరిశీలించారు. ఇందులో భాగంగా బేస్ వర్క్‌షాప్, సర్ఫేస్, క్యాంటీన్ బంకర్ ఏరియాలో పరిశీలించి, అక్కడున్న ఓల్డ్ కేబుల్స్, స్క్రాప్‌ను తొందరగా తీసివేసే విధంగా చేయాలని ఆదేశించారు. సింగరేణి ఆస్తులను, స్థలాలను కాపాడాలని, ఎవరైనా సింగరేణి స్థలాలను కబ్జా చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మేడిపల్లి మెనేజర్ మల్లికార్జున్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, జూనియర్ ఇన్‌స్పెక్టర్ జె.ఉమేష్, చందా శ్రీనివాస్ తదితరులున్నారు.

# రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన డిఎంఎస్


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని రెస్క్యూ స్టేషన్‌ను బెంగళూర్ రీజియన్ డిఎంఎస్ ఐ.సత్యనారాయణ గురువారం సందర్శిం చారు. ఈ మధ్య ఎమర్జెన్సీలో యాక్టీవ్‌గా పార్టిసిపేట్ చేసిన సింగరేణి రెస్క్యూ టీమ్స్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రెస్క్యూ అధికారులు డిఎంఎస్ సత్యనారాయణకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మాధవ రావు, ఇన్‌స్ట్రక్టర్స్ భాస్కర్ రెడ్డి, తిరుపతి, బ్రిగేడ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతికి ముస్తాబైన అంజన్న ఆలయం

- నేటి నుండి 15 వరకు జయంతి ఉత్సవాలు
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు
- కొండగట్టు ఆలయ ఈవో టంకశాల వెంకటేష్



మల్యాల, ప్రభాత వార్త: తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 12 నుండి 15 వరకు జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కొండగట్టు ఆలయ ఈవో టంకశాల వెంకటేష్ తెలిపారు. ఈ మేరకు ఆలయ రాజగోపురం తో పాటు వెలుపల రంగులను వేసి విద్యుత్ దీపాలతో అలంకరణతో పాటు ముస్తాబు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీక్ష స్వాములు భారీ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఆలయంలో చలువ పందిళ్ళతో పాటు తాగునీటి కోసం పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, మూడు రోజుల పాటు ఘనంగా జరిగే ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శ్రీస్వామివారి ఉత్సవ విగ్రహాలను అర్చకులు వేద పండితుల ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో ఎదుర్కొని యాగశాలలో ప్రవేశించడం జరుగుతుందన్నారు. సిఎం కేసీఆర్ కొండగట్టు అభివృద్ధికి కంకణం కట్టుకున్నందున ఈసారి ఉత్సవాలను అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించేందుకు స్థానిక ఎమ్మెల్యే రవి శంకర్, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీల ఆధ్వర్యంలో వివిధ శాఖలతో సమావేశం జరిపి జయంతిని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. సుమారు 4 లక్షల లడ్డూలను తయారీతో పాటు 12 చోట్ల టికెట్ల ప్రసాదాల అమ్మకం కౌంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీక్షస్వాములు మాల విరమణ అనంతరం తలనీలాల సమర్పణ కోసం 1500 మంది నాయి బ్రాహ్మణులను రప్పిస్తున్నట్లు, భక్తులకు తాగునీటి కోసం రోడ్డు ఇరువైపులా 50 చలివేంద్రాలను కొత్త కోనేరులో పుణ్యస్నానాలతో పాటు 120 షవర్ బాత్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రం కోసం శానిటేషన్ నిర్వహణకు 350 మంది కార్మికులను నియమించి భక్తులకు ఈవో భవనం సెల్లార్‌లో మే ఐ హెల్ప్ యు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున భక్తులకు అందుబాటులో 5 చోట్ల వైద్య ఆరోగ్య శిబిరాలను కూడా ఏర్పాటు చేశామని, వీరి వద్ద అందుబాటులో ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో పాటు ప్రాథమిక చికిత్స మందులు, 108 వాహనం కూడా అందుబాటులో ఉంటాయని అన్నారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఇప్పుడున్న విద్యుత్ సామర్థ్యం కంటే అదనంగా లోడుకు తగ్గట్లు విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను కోరినట్లు, ఆలయంలో ఇప్పటికే 16 సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు. జేఎన్‌టియు ద్వారా వచ్చే భక్తులకు తమ వాహనాల పార్కింగ్ స్థలం కేటాయింపు తో పాటు అక్కడి నుండి నేరుగా వై జంక్షన్ వరకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో వచ్చే విధంగా బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఈవో తెలిపారు. సాధారణ భక్తులు, దీక్షస్వాములు రద్దీ లేకుండా స్వామివారి దర్శనం, మాల విరమణ చేసుకునేందుకు గాను భారీ గేట్లను ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసులు కూడా బందోబస్తు ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు రద్దీ తగ్గించడానికి సహకరిస్తామని అన్నారు. అంతేకాకుండా ఆలయంలో రద్దీని నియంత్రించి స్వామివారి దర్శనం, మాల విరమణ సజావుగా జరిగేందుకు గాను పోలీసులకు, అధికారులకు వాకీటాకీలను కూడా వినియోగిస్తున్నట్లు ఈవో వెంకటేష్ తెలిపారు.

# దళితుల అభ్యున్నతి కోసమే దళితబంధును ప్రారంభించిన సీఎం

- సీఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో దళితబంధు గొప్ప పథకం
- దళిత కుటుంబాలకు ఆర్థిక స్వావలంభన తోడ్పాటు ఇవ్వడమే దళితబంధు లక్ష్యం



వేములవాడ, ప్రభాతవార్త : దళితుల అభ్యున్నతి కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించారని వేములవాడ శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. గురువారం వేములవాడ నియోజకవర్గంలో మొదటి దశలో 10 కోట్లతో 100 స్కీముల్లో భాగంగా వేములవాడ పట్టణం 2వ వార్డు శాత్రాజుపల్లిలో డైరీ ఫామ్‌ను, సాయిరక్ష దాబా సమీపంలో శాత్రాజుపల్లికి చెందిన నవీన్ సెంట్రింగ్ షాప్‌ను శాసన సభ్యులు చెన్నమనేని రమేష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి దశలో 100 యూనిట్లను పారదర్శకంగా ఎంపిక చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక చేసిన అభివృద్ధి కార్యక్రమాల్లో దళితబంధు ప్రత్యేకమని, దళితుల కుటుంబాల్లో ఆర్థిక స్వాలంభనకు ఈ పథకం ఎంతో కృషిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మరో 110 కోట్లతో 1100 యూనిట్లను శాసన సభ్యులకు మంజూరు చేశారని వాటితో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. పట్టుదల, నైపుణ్యంతో ఈ స్కీమ్‌ను మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. బ్యాంకు లింకేజీ లేకుండా నడుస్తున్న స్కీమ్ దళితబంధేనన్నారు. మరో 1100 యూనిట్లను మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, ప్రముఖ ఎన్ఆర్ఐ జువ్వాడి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళ ప్రాణాలు కాపాడిన పోలీసులను అభినందించిన ఏసిపి వెంకట్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త: విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి ఒక మహిళ ప్రాణాన్ని కాపాడిన జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు పోలీస్ సిబ్బందికి హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి నగదు ప్రోత్సాహకాన్ని అందించి అభినందించారు. జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.... ఈనెల మూడో తేదిన ఉదయం 10.30 గంటల సమయంలో బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ దగ్గరలో రైలు కిందపడి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నిస్తున్నట్లు పుప్పాల శ్రీలత (32) అనే వివాహితను గుర్తు తెలియని వ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న బ్లూకోట్ సిబ్బంది హుటాహుటినా సంఘటన స్థలానికి చేరుకుని శ్రీలత ప్రాణాలు కాపాడారు. అనంతరం ఆమెను




జమ్మికుంట పోలీస్ స్టేషన్‌కు తరలించగా పట్టణ సిఐ బర్పాటి రమేష్, ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీఖాన్, శ్రీలత కుటుంబ సభ్యులను పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి ఆమెను క్షేమంగా ఇంటికి పంపించినట్లు ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే స్పందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన హెడ్ కానిస్టేబుల్ సారంగధర హోంగార్డులు జలీల్ ఆనంద్‌లను ఏసిపి వెంకట్ రెడ్డి, పట్టణ సిఐ బి. రమేష్ నగదు రివార్డు అందించి అభినంది చారు. పోలీస్ శాఖలో కష్టపడి పనిచేసే వారికి ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందని సమస్యల పట్ల తక్షణమే స్పందించే సిబ్బందికి ఉన్నత అధికారులు తప్పకుండా గుర్తిస్తారని ఆయన అన్నారు. ఈ ముగ్గురు సిబ్బందికి త్వరలోనే కరీంనగర్ సిపి చేతుల మీదుగా కూడా రివార్డు ప్రశంస పత్రాలను అందించే విధంగా మేము ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, జమ్మికుంట పట్టణ సిఐ బి. రమేష్, ఎస్ఐ యూనిస్ అహ్మద్ అలీ, హెడ్ కానిస్టేబుల్ సారంగధర, హోంగార్డ్స్ జలీల్, టి. ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరునికి నాణ్యమైన ఉచిత వైద్యం దీర్ఘకాలికంగా అందించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యం



వేములవాడ, ప్రభాతవార్త : ప్రతి పౌరునికి నాణ్యమైన ఉచిత వైద్యం దీర్ఘకాలికంగా అందించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని వేములవాడ శాసన సభ్యుడు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు అన్నారు. వేములవాడ పట్టణంలో 13 లోలతో నిర్మించిన బస్తీ దవాఖానాను ఎమ్మెల్యే రమేష్‌బాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వైద్య రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించారన్నారు. వేములవాడలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసి గొప్పగా సేవలు అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే పల్లె దవాఖాన మరియు బస్తీ దవాఖానాలు పెట్టి సామాన్యులకు వైద్యం మరింత చేరువయ్యేలా సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభిస్తున్నామని అన్నారు. వేములవాడ పట్టణంలో భక్తులు అధికంగా వస్తారని వారు అనుకోకుండా అనారోగ్యానికి గురైతే తక్షణమే వైద్య సేవలు అందే విధంగా పల్లె దవాఖానాలో సేవలు అందిస్తారన్నారు. అవసరమైతే 100 పడకల ఆసుపత్రికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గంలో 30 ప్రాథమిక హెల్త్ సబ్ సెంటర్ల భవనాలకు రూ.6 కోట్లు మంజూరు చేసిన మంత్రి హరీష్‌రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవి రాజు, ప్రముఖ ఎన్ఆర్ఐ జువ్వాడి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, డిఎంహెచ్‌వో సుమన్ మోహన్‌రావు, డాక్టర్ రవీందర్, దివ్యశ్రీ, కోఆప్షన్ మెంబర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



చొప్పదండి ప్రభాతవార్త: పట్టణంలోని పదవ వార్డుకు చెందిన గజ్జెల రుక్కమ్మ హఠాత్తుగా మృతి చెందగా వారు నిరుపేద కుటుంబం కావడంతో రామకృష్ణ సేవా సమితిని సంప్రదించగా అంతిమ సంస్కారాల కోసం ఆర్థిక సహాయం అందించారు. ఈ మేరకు రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు కొక్కుల కనుకయ్య ఐదువేల రూపాయల నగదును అంత్యక్రియాలకు రామకృష్ణ సేవా సమితి సత్సంగం వ్యవహారాల ఇంచార్జీ ఉడుత శంకరయ్య చేతులమీదుగా అందజేశారు. ఈసందర్భంగా మానవత్వానికి మారుపేరుగా నిలిచిన కొప్పుల కనుకయ్యను పలువురు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం కప్పు క్రీడా పోటీల నిర్వహణపై సమీక్ష



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిపి చాంబర్‌లో సిఎం కప్ క్రీడా పోటీల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని ఎంపిపి చిలుక రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని గ్రామ పంచాయితీల పరిధిలో క్రీడల్లో రాణిస్తున్న 15 నుండి 36 సంవత్సరాల లోపు ఉన్నవారు ఆసక్తి ఉంటే ఐదు రకాల క్రీడా కార్యక్రమాలకు ఈనెల 15 నుండి 17 వరకు మండల స్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొనవచ్చని అన్నారు. క్రీడలలో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లాలో నిర్వహించే క్రీడా పోటీలకు ఎంపిక అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపిడిఓ రాజగోపాల్‌రెడ్డి, అన్ని గ్రామాలకార్యదర్శులు ఫీల్డ్‌అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# వీణాధరి విద్యార్థులను అభినందించిన ఎస్సై



చొప్పదండి ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతంలో కార్పోరేటుకుదీటుగా ఫలితాలను సాధించిన పట్టణంలోని వీణాధరి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను ఎస్సై ఉపేంద్రచారి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పదవ తరగతి వార్షిక ఫలితాలలో గోపు సాత్వికరెడ్డి 9.7, మనీదీప 9.7 జిపిఏ సాదించగా పైడ హసిని, కనకట్ల సంజన, పిల్ల లమర్రి చంద్రశేఖర్‌లు 9.3 జిపిఏలు సాధించారు. వీరిని ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. పుష్ప గుచ్చం అందజేసి వారి ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నిర్ణిత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధన కోసం ప్రణాళిక బద్దంగా నిరంతరం కృషి చేస్తేనే లక్ష్యం నేరవేరుతుందని అన్నారు. ఈ సందర్బంగా పాఠశాల యజమాన్యాన్ని ఉపాధ్యాయ బృందాన్ని అయన ప్రత్యేకంగా అభినందించి ప్రశంసించారు. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయ వర్గం తల్లిదండ్రులు అందించిన సహకారంతో ప్రతియేటా తమ పాఠశాల విద్యార్థులు అత్యున్నత విద్య ప్రమాణాలను సాదిస్తున్నారని అన్నారు. కార్పోరేటుకు దీటుగా ప్రతియేటా ఫలితలను సాధిస్తూ విద్యార్థుల పురాభివృద్దికి కృషి చేస్తున్నామని అన్నారు. తమ పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు ప్రభుత్వం, ప్రభుత్వేతర సాఫ్ట్‌వేర్, హర్డ్‌వేర్ దేశ విదేశాలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫామ్ ఆయిల్ సాగుపై అవగాహన



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో ఫామ్ అయిల్ పంట సాగుపై సర్పంచ్ తాళ్లపల్లి సుజాతశ్రీనివాస్ గౌడ్ ఫీల్డ్ ఆఫీసర్ వంశీ ఎఇఒ రమ్యజ్యోత్స్న మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్‌లు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ ఫామ్ ఆయిల్ వరిపంట మాదిరిగా కాకుండా డిమాండ్ ఉన్న పంట అని అన్నారు. అమ్ముకొవడానికి ఇబ్బంది ఉండదని పంట మొక్కలు ఇచ్చిన కంపెనివారు పంటను కొనుగోలు చేస్తారని దళారుల ప్రమేయం ఉండదని అన్నారు. ప్రతి సంవత్సరం దున్నుకోవడం, విత్తనాలు కొనుక్కోవడం నాటేసుకోవడం లాంటి అవసరం ఉండదని అన్నారు. ఒక్కసారి ఫామ్ ఆయిల్‌మొక్కలు నాటితే నాల్గువ సంవత్సరం నుండి మూప్పై సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరం జూలై నెల నుండి మొదలుకుని జనవరి నెల వరకు గెలలు పండుతూ నెలంతరం దిగుబడినిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తు తిరుపతి, రైతు సమన్వయ కమిటిఅద్యక్షులు సత్తు తిరుపతి, ఫ్యాక్స్ డైరెక్టర్ సత్తు నర్సయ్య, సర్పంచ్‌లు తోట ప్రభాకర్ రెడ్డి, చొక్కల్ల కనుకయ్య, రైతులు పాము ప్రభాకర్, సత్తుసత్యం, సత్తు రవి, సత్తు దామోదర్, సత్తు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ జోడో.. బూత్ జోడో కార్యక్రమంలో కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త




జగిత్యాల జిల్లా కేంద్రంలోని యువజన కాంగ్రెస్ జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో స్థానిక దేవీశ్రీ గార్డెన్స్‌లో జరిగింది. ఈ యూత్ జోడో యూత్ జోడో శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర యూత్ ఇంచార్జీ సురభి దివేది, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేవరెడ్డి, రమేష్‌బాబు, ఖాలిద్ అహ్మద్‌లు రాగా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశనం చేశారు. ముత్యంపేట్ చక్కెర ఫ్యాక్టరీ పునరుద్దరణ చేయాలని డిమాండ్ చేసూ నిరసనగా ప్రతి నిత్యం ధరిస్తున్న నల్ల బ్యాడ్జీని కాంగ్రెస్ అధ్యక్షుడు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పోతు శేఖర్, అంజిరెడ్డి, రిజ్వాన్ పాషా, నరేష్, సత్యనారాయణ, నవీద్, అక్బర్, మహేష్, అరుణ్, రాజేష్ రాకేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థులకు సన్మానం

కథలాపూర్, ప్రభాతవార్త



ఇటీవల ప్రకటించిన ఎస్సెస్సీ బోర్డు ఫలితాల్లో కథలాపూర్ మండల టాపర్‌గా నిలిచిన మండలంలోని తాండ్రియాల గ్రామానికి చెందిన ఒగ్గు హారిక (9.8) సాధించగా, ఆ విద్యార్థినీని సర్పంచ్ గడీల గంగాప్రసాద్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యనందించబడుతుందని, తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం మన ఊరు–మడి కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. తాండ్రియాల ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం దుమల స్వామి, ఎస్ఎంసీ చైర్మెన్ చాంద్‌పాషా, వీడీసీ చైర్మెన్ అల్లూరి జనార్ధన్, పీఏసీఎస్ డైరెక్టర్ జలేందర్, కారోబోర్ సాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట పట్టణంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుకలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు తో కలిసి హజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి మల్లయ్య, కౌన్సిలర్లు పొనగంటి సారంగం, పొనగంటి రాము, దేశిని రాధా సదానందం, మద్ది లావణ్య, గాజుల భాస్కర్, పాతకాల రమేష్, బొంగోని వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి



మల్యాల, ప్రభాత వార్త: మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పంచాయతీ పరిధీలోని కొండగట్టు దిగువలో గల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉన్నట్లు గురువారం స్థానికులు గ్రామ సర్పంచ్ తిరుపతి రెడ్డికి సమాచారం ఇవ్వగా ఈ మేరకు సర్పంచ్ పోలీసులకు తెలియపరిచారు. సుమారు 35 నుండి 45 ఏళ్ళ వయసు గల వ్యక్తి ఇదే గుడి పరిసరాల్లో స్వీపర్‌గా పనిచేస్తూ ఉండేవాడని, అనారోగ్యంతో మృతి చెందినట్లు అనుమానం వ్యక్తం అవుతుందని పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు సతీమణి శ్వేత

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలకు రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ సతీమణి గెల్లు శ్వేత గురువారం పలు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. సాయి గార్డెన్‌లో పొనగంటి భాగ్యలక్ష్మి సంపత్ కుమారుడు అనిల్ సింధుల వివాహం, స్వాతి గార్డెన్స్‌లో పొనగంటి రవీందర్ సరోజన కుమార్తె ప్రవళిక వాసు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీపతి నరేష్, పొనగంటి రాము, బిఆర్ఎస్వీ నాయకులు అన్నం ప్రవీణ్, గుల్లి రమేష్, పర్లపల్లి నాగరాజు, క్రాంతి, ఆవుల తిరుపతి, సంతోష్ కుమార్, భూపతి రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గంగ దేవమ్మ జాతరకు ముస్తాబైన కట్టంగూర్

## నూతన శోభను సంతరించుకున్న ఆలయం
## పెద్దఎత్తున తరలిరానున్న భక్తులు
## వారం రోజుల పాటు ఉత్సవాలు





కట్టంగూర్, మే 11 ప్రభాతవార్త

మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన గంగ దేవమ్మ ఆలయం ప్రారంభానికి ముస్తాబైంది. యాదవుల ఆరాధ్యదైవంగా భావించే గంగదేవమ్మ అమ్మవారి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. వారం రోజులపాటు జరిగే గంగదేవమ్మ జాతరకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది రంగులను వేయడంతో విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ జాతరకు మండలం నుంచే కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి భక్తులు పెద్దఎత్తున తరలిరానున్నారు. భక్తకోటి కోర్కెలు తీర్చే కల్పవల్లి, కట్టంగూర్ గంగదేవమ్మ తల్లి జాతర ఈనెల 17వ తేదీ వరకు అత్యంత వైభవంగా జరుగనుంది. ఎన్నో సంవత్సరాల క్రితం అమ్మవారి జాతరను నిర్వహించారు. తిరిగి చాలా రోజులకు గంగమ్మ జాతరను నిర్వహిస్తుండటంతో పెద్దఎత్తున భక్తులు తరలిరానున్నారు. గంగజాతర సంరంభం మొదలైంది. ఈ ఉత్సవాలు ఈనెల 9న విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, నవగ్రహ ఆరాధన, దీక్షాధారణ, అంకురార్పణ, రక్షాబంధనం, యాగం ప్రారంభం కాగా, 10న విఘ్నేశ్వరహోమం, రుద్రహోమము, ఉద్వసదిహోసం, స్నపణం, ప్రదోషకా పూజను నిర్వహించారు. గురువారం రోజున జమాధి హోమం, దేవతా ప్రతిష్ఠ, పూర్ణాహుతి, బలిదానం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. అదేవిధంగా ఈనెల 14న గంగతెప్ప, 15వ తేదీన అమ్మవారికి బోనాలను సమర్పించడంతోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. తిరిగి ఈనెల 16న పొడువు, మాణిక్యమ్మ వేషం, ఆకుమంచమ్మ భోనం సమర్పించనున్నారు. ఈనెల 17వ తేదీన నెలవారంతో జాతర ముగియనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.



గురువారం జరిగిన యాగంలో మాజీ జడ్పీటీసి సుంకరబోయిన నరిసింహ యాదవ్ దంపతులతోపాటు పలువురు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి యాగం నిర్వహించారు. పెద్దఎత్తున జరిగే ఈ గంగదేవమ్మ ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గంగదేవమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి 11 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ కోరారు. గురువారం మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డు భద్రమ్మ రామలింగయ్య, సర్పంచ్ కరుణాకర్, ఉప సర్పంచ్ మల్యాల రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ నరేష్, డాక్టర్ మణిరత్నం, సిహెచ్ఓ చరణ్ నాయక్, ఆప్తో మెట్రిషియన్ వేణు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

అర్వపల్లి 11 ప్రభాతవార్త

అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నం సంతోష్ కోరారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని, ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యాన్ని వెంటనే కొనాలని కోరారు. ఐకెపి సెంటర్లలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐకెపి సెంటర్లలో జరిగే అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.

## గుండు నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి

నాగారం 11 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన గుండు నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం వర్ధమానుకోట ఎంపిటిసి-2 వడ్డే పరశురాములు గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థికసాయం అందజేసి మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మెన్ యారాల రాంరెడ్డి, ఉప సర్పంచ్ ఈదుల కిరణ్‌కుమార్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండగోర్ల ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు ఈదుల అరుణ్‌కుమార్, గుండు శ్రీను, యాదగిరి, రాంమూర్తి, జలందర్, నర్సయ్య, లింగమల్లు, మల్లయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన మాంటిసోరి విద్యార్థులు

రాజాపేట ప్రభాతవార్త:







మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ముగ్గురు విద్యార్థులు ఎస్ఎస్‌సి 2022-23 విద్యా సంవత్సరంలో మండల స్థాయిలో రెండవ ర్యాంకు దక్కించుకున్నారు. పాఠశాల నుండి మొత్తం 34 మంది ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కాగా 14 మంది బాలికలలో పూర్తి విద్యార్థినిలు ఉత్తీర్ణులు అయ్యారు. 20 మంది బాలురు పరీక్షల హాజరుకాగా 13 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా మండలంలో మొత్తం 422 మంది విద్యార్థులు 15 పాఠశాలల నుండి హాజరుకాగా ద్వితీయ స్థానంలో మండల స్థాయిలో మాంటిసోరి పాఠశాలకు చెందిన ఏకంగా ముగ్గురు పెంట శ్రావణి, చలివేదుల అమృత హాసిని, ఏక్కలదేవి భువనేష్ బట్‌లు 9.7 జీపీఏ సాధించి రెండవ ర్యాంకు పొందారు. ఉత్తమ ర్యాంకు సాధించిన ముగ్గురు విద్యార్థులను పలువురు అభినందించారు.

## మున్నూరు కాపు సత్రం అభివృద్ధికి సహకరించాలి

మఠంపల్లి మే 11 ప్రభాతవార్త

మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ప్రాంగణంలో నిర్వహిస్తున్న మున్నూరు కాపుసంఘం అన్నదాన సత్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నిత్యాన్నదాన సత్రకమిటి కన్వీనర్ తోట వెంకయ్యనాయుడు, మున్నూరు కాపుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల రంగారావు, రాష్ట్ర కార్యదర్శి కోలా నాగేశ్వరరావులు అన్నారు. గురువారం మట్టపల్లి అన్నదానసత్రంలో సంఘం సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్ర నిర్మాణంలో మిగిలిపోయిన పనులు పూర్తిచేసేందుకు దాతలు సహకరించాలని కోరారు. స్వామివారి కళ్యాణబ్రహ్మోత్సవాల సందర్భంగా అన్నదానానికి సహకరించిన దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీసభ్యులు పసుపులేటి ఆదినారాయణ, తుమ్మల నారాయణ, ధవణం నాగేశ్వరరావు, కంబాల రామయ్య, వెంకటేశ్వర్లు, ఆర్.విజయశ్రీ, కాశయ్య, పొట్ల జగన్‌మోహన్‌రావు, కామిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన ప్రజాసేవ సమితి సభ్యులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సుధాకర్‌రెడ్డిని ప్రజాసేవా సమితి సభ్యులు గురువారం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, పోతరాజు శేఖర్, మాటూరి వెంకటేశం, దొడ్డి సత్యం, ఎండి.హుస్సేన్, భీమగాని మధు, సొల్లేటి స్వామి, ఎండి.బల్లాల పాల్గొన్నారు.

## సాయిబాబా గుడిలో అన్నదాన కార్యక్రమం

తిరుమలగిరి 11 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని తిరుమలహిల్స్‌లోని సాయిబాబా గుడిలో ఇమ్మడి సోమనర్సయ్య ఉమారాణి పెళ్లిరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, మంద పద్మారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె చేసే ఉద్యోగులను తొలగించే హక్కు ఏ ప్రభుత్వాలకు లేదు

## - సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

సమ్మె చేసే ఉద్యోగులను తొలగించే హక్కు ఏ ప్రభుత్వాలకు లేదని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ.ముత్యం రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని, గురువారం సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు సందర్శించి, సంఘీభావం, సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 రోజులుగా శాంతియుతంగా న్యాయమైన సమస్యల పరిష్కారం చేయాలని సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధం ప్రయోగించడాన్ని సిఐటియు తరుపున తీవ్రంగా ఖండించారు. సమ్మె చేసే ఏ ఉద్యోగిని, కార్మికున్ని తొలగించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని, ఇలాంటి తప్పుడు పద్దతులతో, బెదిరింపులతో ఉద్యమాలను, సమ్మెలను అణిచివేస్తామని భావిస్తే అది ప్రభుత్వ అవివేకానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన తప్పుడు పద్దతులు మానుకొని, సమ్మెకు నాయకత్వం వహిస్తున్న యూనియన్లను చర్చలకు పిలిచి, సమస్యల



పరిష్కారానికి తగు చర్యలు తీసుకొని, సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాబోయే రోజుల్లో పంచాయతీ కార్యదర్శుల సమ్మె మరింత ఉధృతం అవుతుందని, ఆ పోరాటానికి సిఐటియు అండగా నిలబడుతుందని, దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి.జ్యోతి, జిల్లా నాయకులు ఎండి.ఖాజా, మామిడిపల్లి తిరుపతి, అశోక్ తదితరులున్నారు.

# పది ఫలితాల్లో బాలికలదే హవా

పాలకుర్తి, ప్రభాతవార్త.

పదవ తరగతి ఫలితాల్లో పాలకుర్తి మండలంలో బాలికలు తమ ప్రతిభను చాటుకున్నారు. బాలుర కంటే బాలికలే పరీక్షల్లో పై చేయి సాధించారు. మొత్తం 113 మంది బాలికలు పరీక్షలకు హాజరు కాగా, 94 మంది బాలికలు ఉత్తీర్ణులయ్యారు. 95 మంది బాలురకు గాను 73 మంది ఉత్తీర్ణత సాధించారు. పాలకుర్తి కెజిబివి పాఠశాల నుంచి 37 మంది బాలికలు హాజరు కాగా, 34 మంది ఉత్తీర్ణులయ్యారు. బసంతనగర్ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి 17 మంది హాజరు కాగా, 8 మంది ఉత్తీర్ణత పొందారు. ఇసాలతక్కల్లపల్లి నుంచి 6 మంది హాజరు కాగా, ఇద్దరు పాస్ అయ్యారు. ఎఫ్‌సిఐ జిల్లా పరిషత్ నుంచి ఇద్దరు హాజరు కాగా, ఇద్దరూ ఉత్తీర్ణులయ్యారు. జయ్యారం జడ్పీహెచ్ఎస్ నుంచి 24 మంది హాజరు కాగా 22 మంది తమ ప్రతిభను చాటుకున్నారు. కన్నాల జిల్లా పరిషత్ నుంచి 6 మంది హాజరు కాగా, ఐదుగురు ఉత్తీర్ణులయ్యారు. కుక్కలగుడూర్ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి 16 మంది హాజరు కాగా, 16 మంది ఉత్తీర్ణులయ్యారు. ముంజంపల్లి పాఠశాల నుంచి ముగ్గురు హాజరు కాగా, ముగ్గురూ ఉత్తీర్ణులయ్యారు. పాలకుర్తి నుంచి ఇద్దరు హాజరు కాగా, ఇద్దరికిద్దరూ ఉత్తీర్ణులయ్యారు. మొత్తం మీద బాలుర కంటే బాలికలు తమ ప్రతిభను చాటుకున్నారు.

# ఆయిల్‌ఫాం సాగుతోనే రైతుల ఆర్థికాభివృద్ధి

మోత్కూరు ప్రభాతవార్త:

మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో రైతు ఒర్సు నర్సింహ వ్యవసాయ క్షేత్రంలో 15 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే వేయటానికి గురువారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయిల్ పామ్



సాగుతోనే రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాబట్టి జిల్లాలోని రైతులు ఆయిల్ సాగువైపు రావాలన్నారు. వచ్చే నెల జూన్ నుండి ఆయిల్ పామ్ మొక్కలు నాటుకోవడానికి అనువైన సమయం కాబట్టి రైతులు డ్రిప్ సర్వేలు చేయించుకోవాలన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను నాటుకున్న తరువాత అంతర్ పంటలు పత్తి, కంది ఇతర మెట్ట పంటలు పండించుకునే అవకాశం ఉంటుంది. రైతులు ముందుగానే డ్రిప్, మొక్కలకు డిడిలు కట్టి సిద్దంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, బత్తిని హనుమంతు, సర్పంచ్ బత్తిని తిరుమలేష్, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి : సిఐటియు

తిప్పర్తి, మే 11, ప్రభాతవార్త:




ఐకెపి వివోఏల సమస్యలను పరిష్కరించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని వివోఏల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి లెంకల వసంత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల సమాఖ్య ఆఫీసు ముందు వివోఏ 25వ రోజులో భాగంగా వివోఏల సమ్మెలో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకెపి వివోఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న సమ్మెకు పూర్తిగా మద్దతు తెలియజేయటం జరిగింది. వెంటనే వివోఏల సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని వివోఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి యూనియన్లతో చర్చలు జరిపి వారి డిమాండ్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏ జిల్లా నాయకురాలు మంతాల మంగమ్మ సైదయ్య సామ్రాజ్యం రుమాన సువర్ణ, రమణ, సంధ్య, సైదులు, స్రవంతి, అశ్విని, అనిత, అన్నపూర్ణ, విజయపార్వతి, వసుమతి లక్ష్మి, నాగమ్మ, రేణుక, పరశురాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి కూతురికి పుస్తె మట్టెలు,పట్టుచీర,ఆర్థికసాయం చేసిన మహాసభ రాష్ట్ర కార్యదర్శి రచన



జగిత్యాల,బ్యూరో ప్రభాతవార్త :

నిజామాబాద్ బడా బింగల్‌లో తండ్రిని కోల్పోయిన వధువుకు తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో డా.కవిత సమక్షంలో వధువుకు పుస్తె,మెట్టలు,పట్టుచీర తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ రాష్ట్రకార్యదర్శి జగదం రచన ఈసి మెంబర్ జగదం సృజన వధువుకు అందజేశారు.వధువు అనూషకి బరోసాగా తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అండగా ఉంటామని అధైర్య పడకూడదని స్థానిక మున్నూరుకాపు మహిళ మణులు పూలు పసుపు కుంకుమలు ఇచ్చి వధువుని దీవించారు.

# ఈ నెల 16,17 తేదీలలో మండల స్థాయి సీఎం కప్ 2023

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

సీఎం కప్ 2023 సంవత్సరానికి సంబంధించి మండల స్థాయిలో ఈనెల 16 నుండి 17 వరకు క్రీడలు మండల పరిధిలోని 15 నుండి 36 సంవత్సరముల వయసు కలిగిన యువతీ, యువకులకు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు నందు నిర్వహించబడునని ఆత్మకూరు(ఎం) ఎంపీడీఓ తెలిపారు. ఈ పోటీలకు సంబంధించి మండల కమిటీ చైర్మన్, మండల పరిషత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆత్మకూరు నందు ముందస్తు ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీఓ బి.యాదగిరి, ఎంపీఓ జె.పద్మావతి, ఎస్ఐ నాగరాజు, ఆర్ఐ సిహెచ్.యాదగిరి, పీడీ డి.ఇందిరాప్రియ, పీఈటి ఎస్.మల్లేశం, ఏ.స్వప్నలు హాజరయ్యారు. ఈ క్రీడలలో పాల్గొనుటకు ఆసక్తి కలిగిన యువత 15న ఉదయం 11 గంటలలోపు పీఈటి ఎస్.మల్లేశం, పీడీ డి.ఇందిరాప్రియలకు లేదా మండల పరిషత్ కార్యాలయం ఆత్మకూరుకు టీం ఎంట్రీలు పంపిచగలరని తెలిపారు.

# జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పట్టణంలో ఖిలాగడ్డకు చెందిన పాత్రికేయుడు రిపోర్టర్ ఎండి.షాబీర్ సోదరి మృతి చెందగా ఖిల్లా వద్ద వారి స్వగృహంలో కుటుంబ సభ్యులను పరామర్శించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.వారి వెంట మైనార్టీ నాయకులు సిరాజుద్దీన్‌మన్సూర్,కమల్,తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించిన కలెక్టర్

నకిరేకల్, మే 11, ప్రభాతవార్త:

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్లగొండ మండలం చిన్న సూరారం, నకిరేకల్ మండలం తాటికల్ కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ళ తీరును, చెల్లింపులు గురించి కలెక్టర్ రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంకు వచ్చిన ధాన్యంను లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేసి మిల్లులకు తరలించాలని అన్నారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు కూడా అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిల్లులకు వచ్చిన ధాన్యం మిల్లర్లు హమాలీలను పెంచి త్వరగా దిగుమతి చేసుకొని లారీలను పంపించాలని కలెక్టర్ అధికారులకు మిల్లర్లకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట డి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల డి.యం. నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐని సన్మానించిన ప్రజాసేవ సమితి సభ్యులు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ సుధాకర్‌రెడ్డిని ప్రజాసేవా సమితి సభ్యులు గురువారం సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాటూరి బాలరాజు, పోతరాజు శేఖర్, మాటూరి వెంకటేశం, దొడ్డి సత్యం, ఎండి.హుస్సేన్, భీమగాని మధు, సొల్లేటి స్వామి, ఎండి.బల్లాల పాల్గొన్నారు.

# చీర్లవంచలో పోలీస్ మీకోసం కార్యక్రమం

వేములవాడ, ప్రభాతవార్త :

వేములవాడ మున్సిపల్ పరిధిలోని చీర్లవంచ ఆర్అండ్ఆర్ గ్రామంలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు పోలీస్ మీకోసం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేష్ ఆధ్వర్యంలో ట్రాఫిక్



నిబంధనలు, సైబర్ నేరాలు, మూఢ నమ్మకాలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నోబెల్ విద్యార్థులను అభినందించిన మంత్రి కొప్పుల

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పదో తరగతి ఫలితాల్లో నోబెల్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం అభినందించారు. 10జిపిఎ సాధించిన దేవిశ్రీ ప్రసాద్‌ను, 9.8 సాధించిన శ్రీనివాస్, భవానీ, 9 ఆపై జిపిఎలను సాధించిన సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో తమ విద్యార్థులు సాధించిన అద్భుతమైన ఫలితాలే నోబెల్ హైస్కూల్ అందిస్తున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమని అన్నారు. విద్యార్థుల పట్టుదల, అధ్యాపక బృందం, నాణ్యమైన బోధన వల్లే ర్యాంకులు సాధిస్తున్నామని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా గత 12 ఏళ్ల నుంచి పని చేస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల ఉత్తమ బోధన వల్ల ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా నోబెల్ హైస్కూల్ ఫలితాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



కార్యక్రమంలో కరస్పాండెంట్ మోహన్ రాజా, ప్రిన్సిపాల్ ప్రణీత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలో 9వ స్థానంలో నిలిచిన పెద్దపల్లి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో 9వ స్థానాన్ని కైవసం చేసుకుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 13 వరకు జిల్లాలో 10వ తరగతి పరీక్షలు 47 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించగా, 7937 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, బుధవారం రోజున విడుదల చేసిన ఫలితాల్లో 7332 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని, రాష్ట్ర వ్యాప్తంగా పెద్దపల్లి జిల్లా 9వ స్థానాన్ని కైవసం చేసుకుందని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా వరుసగా పెద్దపల్లి జిల్లా పదవ తరగతి పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నదని, 2021 సంవత్సరంలో 15వ స్థానం, 2022 సంవత్సరంలో 12వ స్థానంలో నిలిచిన పెద్దపల్లి జిల్లా ఈ సంవత్సరం ఫలితాల్లో 9వ స్థానాన్ని సాధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం, ప్రత్యేక తరగతుల నిర్వహణ, స్టడీ మెటిరీయల్ తయారు చేసి విద్యార్థులకు అందించడం లాంటి చర్యల కారణంగా పెద్దపల్లి జిల్లాలో ఫలితాలు ప్రతి సంవత్సరం పెరుగుతుందని, భవిష్యత్‌లో మరింత కట్టుదిట్టంగా ప్రణాళిక తయారు చేసి, రాష్ట్రంలో మెరుగైన స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాల సాధనలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, బోధన ఉపాధ్యాయులకు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.



# మరింత బాధ్యతాయుతంగా ప్రజలకు పోలీసు సేవలు

**- రామగుండం సిపి రెమా రాజేశ్వరీ - నూతన కమీషనరేట్ భవనంలో సమీక్ష**






**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా పోలీసు సేవలు అందిస్తామని రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ అన్నారు. ప్రతీ ఒక్క పోలీసు ప్రజల కోసం అంకిత భావంతో విధులు నిర్వహించి, ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించేందుకు అందుబాటులో ఉండే విధంగా ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా, భవిష్యత్ ప్రణాళికతో పోలీస్ కమీషనరేట్ నూతన భవనం నిర్మాణాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిందని సిపి అన్నారు. పోలీసు శాఖ అహర్నిషలు శ్రమిస్తూ ప్రజలకు పూర్తి రక్షణ, భద్రత కల్పించేందుకు వినూత్నమైన సంస్థాగతమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని చెప్పారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ నూతన భవనం ప్రారంభోత్సవం అనంతరం మొదటిసారిగా సిపి రెమా రాజేశ్వరీ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధి పోలీసు అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. గత రెండు నెలలుగా కమీషనరేట్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్, కమీషనరేట్ పరిధిలోని మారుమూల ప్రాంతం వరకు కూడా నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ కోసం సిసి కెమరాల ఏర్పాటు, కమీషనరేట్ పోలీస్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 500 మంది పోలీస్ అధికారులకు, సిబ్బంది మెగా రివార్డు మేళాను నిర్వహించారు. అనంతరం సిపి రెమా రాజేశ్వరీ మాట్లాడుతూ నూతన భవనం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్, నీటిని వృథా చేయకూడదని సూచించారు. బిల్డింగ్ మెయింటెనెన్స్ కోసం వివిధ వింగ్స్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేయడం, రామగుండం పోలీస్ కమీషనర్ పరిధిలో భవిష్యత్‌లో పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాలలో ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు. రామగుండం కమీషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, అమ్మకంపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలపై సిపి అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్, మంచిర్యాల డిసిపి సుధీర్ కేకన్, ఎఆర్ అడిషనల్ డిసిపి రియాజ్ హుల్‌హక్, కమీషనరేట్ పరిధిలోని ఎసిపిలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## కోమట్స్, ఎల్అండ్‌టి కంపెనీ ప్రతినిధులతో జిఎం సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** కోమట్స్, ఎల్అండ్‌టి (జపాన్) కంపెనీ ప్రతినిధులతో సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ గురువారం సమావేశం నిర్వహించారు. ముందుగా ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3 ప్రాజెక్ట్‌ను వారు సందర్శించారు. బేస్ వర్క్‌షాప్‌లో ఉన్న కోమట్స్ (జపాన్) కంపెనీ హెచ్ఇఎంఎం యంత్రాల పని తీరును పరిశీలించారు. అనంతరం కోమట్స్, ఎల్అండ్‌టి (జపాన్) కంపెనీకి సంబంధింనచి హెచ్ఇఎంఎం యంత్రాలు ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 ప్రాజెక్ట్‌లో పని చేస్తున్న యంత్రాల పని తీరు, వాటి సామర్థ్యం, రక్షణ పరమైన ఇబ్బందులు తదితర అంశాలను చర్చించారు. హెచ్ఇఎంఎం యంత్రాలలో ఇండియన్ రోడ్డు రవాణా విధానానికి అనుగుణంగా క్యాబిన్ కుడివైపు డ్రైవ్ చేసేందుకు వీలు కలిగే విధంగా మార్పులు, ఆపరేటర్‌కు రక్షణ పరమైన ఏర్పాట్లపై కంపెనీ ప్రతినిధులకు ఏరియా జిఎం ఎ.మనోహర్ తగు సూచనలు చేశారు. సమావేశంలో ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గా ప్రసాద్, కోమట్స్ అండ్ ఎల్అండ్‌టి కంపెనీకి సంబంధించిన ప్రతినిధులు, ఇతర అధికారులున్నారు.



# భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**_ పది జిపిఏ సాదించిన సిద్దార్థ విద్యార్థులకు అభినందనలు**



**సిరిసిల్ల బ్యూరో, మే ll, ప్రభాతవార్త :** భవిష్యత్తులో గొప్ప చదువులు చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర పౌర సరపరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని సిద్దార్థ విద్యా సంస్థలకు చెందిన పది జిపిఎ సాదించిన విద్యార్థులను మంత్రి అభినందించారు. పది జిపిఎ సాదించిన తొమ్మిది విద్యార్థులు వి అంజలి, బి సుచిస్మిత, వి ప్రహర్షిత, ఎ వైష్ణవి, డి స్ఫూర్తి, కె ప్రీతిక, బి అబిజ్ఞ, డి వెంకటసాయి, వి సిద్దార్థలను కరీంనగర్‌లోని అధికారిక నివాసంలో మంత్రి విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఒకే పాఠశాల నుంచి తొమ్మిది జిపిఏలు రావడం అబినందించదగ్గ విషయమన్నారు. భవిష్యత్తులో కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అదిరోహించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిద్దార్థ విద్యా సంస్థల కరస్పాండెంట్ నాగుల సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ ఏజెంట్లలను ఆశ్రయించి మోసపోవద్దు

**- విదేశాలకు వెళ్ళే వారికి నకిలీ విసాల ఇచ్చి మోసం చేస్తే పిడి అక్ట్ నమోదు చేస్తాం**

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** విదేశాల్లో ఉద్యోగా, ఉపాధి కోసం వెల్లే వారికి నకిలి విసాలు ఇచ్చి మోసం చేస్తే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పి ఆఖిల్ మహాజన్ అన్నారు.గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో ఉన్న వారికి కౌన్సిలింగ్‌ను జిల్ల ఎస్పి అఖిల్ మహాజన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులు విదేశాల్లో ఉద్యోగ అవకాశం కోసం ఉపాధి కోసం గల్ఫ్‌కోసం అభ్యర్థులకు నకిలీ విసాలు ఇచ్చి వారి నుండి అధిక మొత్తం డబ్బులు తీసుకొని మాయ మాటాలు చెప్పి మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకొబడుతుందని తెలిపారు. జిల్లాలో గత నాలుగు నెలల్లో 14 మంది నకిలి ఏజెంట్లను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.పిడి అక్ట్ నమోదు చేసి హిస్టరి షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలో గతంలో,ప్రస్తుం ఏజెంట్లగా చెలామణి అవుతున్న వారిపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉద్యోగం,ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్ళు యువకులు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లు మాత్రమే ఆశ్రయించి వారి ద్వారనే వీసాలు పొందవలసిందిగా ఎస్పి కొరారు.జిల్లాలో ఎవరైతే ఏజెన్సిల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారి కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ అధికారి ఫోన్ నెంబర్ 8712656411 నేరుగా ఫోన్ కాల్ ద్వారా పిర్యాదు చేస్తే ఆ పిర్యాదుపై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదురు ఏజెంట్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఉపాధి ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్ళువారి జిల్లాలోని ఏజెంట్లను సంప్రదించే ముందు వారికి సంబంధించిన వివరాలను ప్రభుత్వ ఏజెంట లేదా నకిలీ ఏజెంట అతని మీద ఎలాంటి కేసులు ఉన్నాయా మొదలగు సమాచారం నెం బర్ ద్వారా తెలుసుకో వచ్చుని అన్నారు. ఈ సమావేశంలో డి ఎస్పి నాగేంద్ర చారి ,రవికుమార్, సిఐ లు కరుణాకర్ , ఉపేందర్ , అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

